జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 5 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 05 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



## అసెంబ్లీ ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యం!

- కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం
- అసోం అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ సన్నద్ధం
- ప్రియాంక గాంధీ సారథ్యంలో అభ్యర్థుల ఎంపిక
- అసోం, బంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి కోసం కమిటీలు ఏర్పాటు



# 'ఒలింపిక్స్-2036' క్రీడల నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం

- అండర్-17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చింది
- 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయి
- 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది
- ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుంది

## భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర

# దశ - దిశ మారబోతోంది



- భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం: సీఎం చంద్రబాబు
- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు

**అమరావతి**

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన తొలి విమానం ల్యాండింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. '2014 - 2019 మధ్య కాలంలో ఈ విమానాశ్రాయ నిర్మాణం ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టింది. ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన 4 శాతం పనులు కూడా పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. గడిచిన 18 నెలల్లో విమానాశ్రయ పనులు వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి రావడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. భోగాపురం ఎయిర్ పోర్టు ఆ ప్రాంత కనెక్టివిటీ పెంచి అభివృద్ధికి దోహద పడుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, నేషనల్ హైవేలు, ఐటీ సహా వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర దశ దిశ మారబోతోంది. అన్ని ప్రాంతాల సమగ్రఅభివృద్ధికి సంకల్పంతో - మిగతా3లో

# కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
- కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు



# రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

- విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం
- మంత్రి అచ్చెన్నాయుడు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోంది
- ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది
- గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు

**అమరావతి**

విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోంది. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూడ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర్ఖపు నిర్ణయాలతో అప్పులపాలు చేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే - మిగతా3లో

# ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు




- ఉద్యోగుల హక్కుల పరిరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- దేశానికి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ
- రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత

**అమరావతి**

కూటమి ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు ఎస్. సవిత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ వైపు ఆశతో చూస్తున్నారని, ఒక బీసీ మంత్రిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేసిన బీసీ అసోసియేషన్ అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం, గౌరవ అధ్యక్షులు అప్పారావు సహా ఇతర బీసీ నాయకులకు ఆమె కతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను రాష్ట్రంలో అమలు చేసిన తొలి నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, వారు రాజకీయంగా, - మిగతా3లో



# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు: భారత్

జవెనెజువెలాలో నెలకొన్న పరిణామాలపై స్పందించిన భారత్

- నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ వెల్లడి
- ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షాలను కోరుతున్నాం'

## భాష, వారసత్వం, సంస్కృతి వల్లే

# మన సంబంధాలు బలోపేతం



- మహాసభలు భాష, నాగరికతను మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయి
- "తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, మారిషస్‌లో కూడా అంతే ప్రాముఖ్యం ఉంది
- అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారు
- ఈ పండగనాడు మారిషస్‌లో సెలవు దినం
- పలు నాగరికతల మధ్య విభిన్న క్యాలెండర్లు ఉండవచ్చు గానీ, ప్రాథమిక సూత్రం మారదు.

**గుంటూరు**

ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదని మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తెలిపారు. మహాసభలు భాష, నాగరికతను మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, - మిగతా3లో

# భాష, వారసత్వం, సంస్కృతి వల్లే
# మన సంబంధాలు బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

మారిషస్‌లో కూడా అంతే ప్రాముఖ్యం ఉంది. అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారు. ఈ పండగనాడు మారిషస్‌లో సెలవు దినం. పలు నాగరికతల మధ్య విభిన్న క్యాలెండర్లు ఉండవచ్చు గానీ, ప్రాథమిక సూత్రం మారదు. కొత్త ఆరంభాలను నిరంతరం దూరదృష్టితో మలచడం మన సమష్టి బాధ్యత. ఈ మహాసభ నిర్వహణ ఆంధ్ర సారస్వత పరిషత్తు దూరదృష్టికి నిదర్శనం. మీరు తెలుగు భాష, సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిపారు. తెలుగు.. భారత్‌లో మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉంది. తెలుగు భాష, సంస్కృతి ప్రవాసుల అంతర్భాగంలో ఉంది. ఇది రెండు దేశాలను కలిపే శాశ్వతమైన ప్రజా సాంస్కృతిక బంధాలను తెలుపుతుంది. ఈ మహాసభ తెలుగు ప్రవాసుల గుర్తింపును తెలియజేస్తోంది. ఇది ఖండాల మధ్య అనుసంధాన్ని పెంపొందిస్తోంది. ఈ మహాసభల్లో జరిగిన చర్చల ఫలితాలు



ప్రపంచ వ్యాప్తంగా తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. అర్థవంతమైన తోడ్పటు అందిస్తాయన్నారు. భారత్, మారిషస్‌ల మధ్య సంబంధం ఉమ్మడి చరిత్ర, విలువలతో కలిగి ఉంది. తమ పూర్వీకులు భారత పుణ్యభూమి నుంచి వచ్చి భాషలను పరిరక్షించారు. సంప్రదాయాలను కాపాడి తరతరాల పాటు వాటిని కొనసాగించారు. 2025 మార్చిలో భారత ప్రధాని మోదీ మారిషస్‌ను సందర్శించడం, ఆ తర్వాత మా దేశ ప్రధాని భారత్‌ను సందర్శించడంతో మా భాగస్వామ్యం ఎంతో పురోగతి సాధించింది. అధికారక రాజనీతికి మించి ఇరుదేశాల మధ్య సంబంధాలను నిలబెట్టేది ప్రజల అనుబంధమే. భాష, వారసత్వం, సంస్కృతి ఇరుదేశాల సంబంధాలను కలుపుతున్నాయి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధరమ్ బీర్ గోకుల్‌కు ఆంధ్ర సారస్వత పరిషత్ భారతమిత్ర అవార్డు ప్రకటించింది. మారిషస్ అధ్యక్షుడికి ఉత్తరాఖండ్ ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి, గజల్ శ్రీనివాస్ అవార్డు అందించారు.

# టీడీపీ గూటికి ఆమంచి..


**ఒంగోలు :** రాష్ట్ర రాజకీయాల్లో ప్రకాశం జిల్లా ది ప్రత్యేక స్థానం. ఎందుకంటే ఇక్కడ రాజకీయ సమీకరణలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. మిగతా జిల్లాలకు ఈ జిల్లా విరుద్ధంగా ఉంటుంది. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో సైతం రెండు స్థానాలను టిడిపికి ఇచ్చింది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో సైతం ఈ జిల్లాలో రెండు చోట్ల వైసీపీ అభ్యర్థులు గెలిచారు. ఎక్కువగా ఇండిపెండెంట్ లు గెలిచిన జిల్లాగా కూడా గుర్తింపు ఉంది. ఇక్కడ పార్టీలతో పాటు నేతలకు సైతం ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుంది. అటువంటి వారిలో ఆమంచి కృష్ణమోహన్ ఒకరు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కానీ యాక్టివ్ గా లేరు. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరిగింది. ప్రకాశం జిల్లాలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి నుంచి ఆయనకు పిలుపు వచ్చినట్లు టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా ఓ టిడిపి ఎమ్మెల్యే ఆయనను కలిశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ఆమంచి కృష్ణమోహన్ ను కలిసి చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఆమంచి కృష్ణమోహన్ తెలుగుదేశం పార్టీలో చేరుతారని ప్రచారం మొదలైంది. మొన్నటి ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేశారు. చివరి నిమిషంలో జగన్మోహన్ రెడ్డి ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సొంతం చేసుకున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక ఓట్లు దక్కించుకుంది ఆమంచి కృష్ణమోహన్ మాత్రమే కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే ఒకానొక దశలో ఆయన జనసేనలో చేరుతారని ప్రచారం జరిగింది కానీ.. కూటమి పార్టీల నుంచి సానుకూలత రాకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు ప్రకాశం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. అందుకే జగన్మోహన్ రెడ్డి నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఇంతలో టిడిపి ఎమ్మెల్యే చర్చలు జరపడం మాత్రం కొత్త ప్రచారం



మొదలైంది. 2009లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ప్రోత్సాహంతో చీరాల టికెట్ దక్కించుకున్నారు ఆమంచి కృష్ణమోహన్. ఒక సాధారణ జడ్పిటిసి గా ఉన్న ఆయన ఏకంగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీ వెంట అడుగులు వేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి 2014 ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి విజయం సాధించారు ఆమంచి కృష్ణమోహన్. అలా తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. అనుబంధ సభ్యుడిగా కొనసాగారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు కరణం బలరాం చేతిలో. అయితే టిడిపి నుంచి గెలిచిన బలరాం కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. దీంతో చీరాలలో కరణం వర్సెస్ ఆమంచి అన్నట్టు పరిస్థితి మారింది. చివరకు జగన్మోహన్ రెడ్డి కరణం బలరాం వైపు మొగ్గు చూపారు. ఆయన కుమారుడు వెంకటేష్ కు టికెట్ ఇచ్చారు. ఆ నిర్ణయాన్ని విభేదించి పార్టీకి గుడ్ బై చెప్పారు ఆమంచి కృష్ణమోహన్. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ టిడిపిలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే నిన్నటి వరకు వైసిపి అని ప్రచారం జరిగింది. కానీ టిడిపి వైపు వెళ్లి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆమంచి చూస్తున్నారు. మరి టిడిపి హై కమాండ్ ఆయనకు ఎలాంటి హామీ ఇచ్చిందో చూడాలి.

# వల్లభనేని వంశీ మళ్లీ గాయబ్

**విజయవాడ :** సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి. 2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వల్లభనేని వంశీ మోహన్ విషయంలో పెద్దగా కలుగ చేసుకోలేదు. అయితే వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి జరిగింది. అప్పటి కేసును ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ పై ఒత్తిడి చేశారు వల్లభనేని వంశీ మోహన్. బాధితుడు ఫిర్యాదుతో ఆ



కేసు మళ్లీ మొదలైంది. అలా ఒక్కో కేసు వల్లభనేని వంశీ మోహన్ మెడకు చుట్టుకుంది. దాదాపు 5 నెలలకు పైగా రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు వల్లభనేని వంశీ మోహన్. పలుమార్లు జైలులో అస్వస్థతకు కూడా గురయ్యారు. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవల రాజకీయ పరామర్శలు చేస్తున్నారు. పొలిటికల్ గా యాక్టివ్ అవుతున్నారు. అయితే ఇప్పుడు మరోసారి వల్లభనేని వంశీ అరెస్ట్ జరుగుతుందని ప్రచారం నడిచింది. కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో తెలుగుదేశం పార్టీ ఒక నిరసన కార్యక్రమం చేసింది. వల్లభనేని వంశీ మోహన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఓ టిడిపి కార్యకర్తపై అనుచరులతో దాడి చేయించారన్నది ఆయనపై వచ్చిన అభియోగం. ఎప్పుడో నెలల కిందట వచ్చిన ఫిర్యాదు పై ఇప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు సిద్ధపడ్డారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ తో పాటు ఆయన అనుచరులు కనిపించకుండా మానేశారు. అప్పటినుంచి వల్లభనేని వంశీ మోహన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. కానీ ఆయన ముందస్తు బెయిల్ కోసం అలా చేసి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకసారి కేసులు ఎదుర్కొని బెయిల్ పై బయటకు వచ్చాక అంత ఈజీగా మళ్లీ జీవితం ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే అంతకు ముందు కేసుల్లో బెయిల్ తీర్పులను ఆధారంగా చేసుకుని న్యాయపరంగా ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. కేవలం కోర్టు నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తారే తప్ప అజ్ఞాతంలోకి వెళ్లారన్నది మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

## రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల తగ్గింపు

-మొదటిపేజీ తరువాయి

నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశాడు. కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోలు చేసి వారి జేబులు నింపుకున్నారు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారు.

**బాధ్యతాయుత పాలన, చారిత్రాత్మక నిర్ణయాలు**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వేల కోట్లు విలువైన ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించింది. 20192024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయం. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం, ముఖ్యమంత్రి చేపడుతున్న విద్యుత్ సంస్కరణల ఫలితం. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గాయి.

**రైతులకు, వినియోగదారులకు నేరుగా లాభం**

జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50కు తగ్గించడం కీలక నిర్ణయం. గత ప్రభుత్వంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఇప్పుడు రూ.4.70కు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ ధరకే విద్యుత్ను కొనుగోలు చేస్తూ, రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యతనిస్తోంది. సోలార్ పవర్ విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సోలార్ పవర్ ప్రోత్సాహానికి ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్రం ఇస్తున్న సబ్సిడీపై అదనంగా రూ.20 వేల అధిక సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

## భోగాపురం ఎయిర్ పోర్టుతో
## ఉత్తరాంధ్ర దశ - దిశ మారబోతోంది

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కోరుకుంటూ.... ఈ శుభసందర్భాన ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నా" అని చంద్రబాబు పోస్టు పెట్టారు.

**ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు: మంత్రి లోకేశ్**

"భోగాపురానికి వాలిడేషన్ ఫ్లైట్ రాకతో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు వచ్చినట్లు అయింది. ఆ ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. కనెక్టివిటీ పెరుగుదల సహా ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఈ ప్రాజెక్టుకు దూరదృష్టితో మార్గనిర్దేశం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. ఈ ఏడాది జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం కానుంది" అని లోకేశ్ వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్: బీసీ జనార్దన్ రెడ్డి**

"భోగాపురం విమానం ల్యాండింగ్ ఏపీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్. వాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరం. రాష్ట్ర విమానాయానరంగంలో ఇది చరిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఎంతో దోహదపడుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారతాయి" అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రభుత్వ ఉద్యోగులే
## ప్రభుత్వానికి వారధులు

-మొదటిపేజీ తరువాయి



పారిశ్రామికంగా ఎదిగేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ఒరవడిని కొనసాగిస్తూ బీసీ ఉద్యోగుల పక్షపాతి గా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల భయాలకు తావులేకుండా ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి ఉందని భరోసా ఇచ్చారు. బీసీ, ఓబీసీ వర్గాల అభివద్ధికి విద్యే కీలకమని, డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లు, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల ఆధునికీకరణ ద్వారా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని తెలిపారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి, పోలవరం, పరిశ్రమల అభివద్ధితో రాష్ట్ర భవిష్యత్తుకు ప్రభుత్వం కషి చేస్తోందని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా బీసీ, ఓబీసీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా అమరావతిలో ఈ మహాసభ జరగడం చారిత్రాత్మకమని అన్నారు. గతంలో బీసీలపై జరిగిన అణచివేతకు ఈ సభ ధైర్యాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో బీసీల వైపు చూడాలంటే భయపడేలా బీసీల రక్షణ కోసం ప్రత్యేక "బీసీ రక్షణ చట్టం" తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అన్ని రంగాల్లో ఎదగాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులతో 26 జిల్లాల కమిటీలను వేయడం అభినందించాల్సిన విషయమన్నారు. గతంలో మాట్లాడితే చాలు అనేక కేసులు పెట్టి జైళ్లల్లో వేసారన్నారు. బీసీ ఉద్యోగులు ఒక మంచి చైతన్యంతో ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో అమరావతిలో ఘనంగా నిర్వహించుకుందాం అని అన్నారు. ఒకప్పుడు బీసీలు అంటే ఓటర్లుగా మాత్రమే ఉండేవారు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వారిని ఓటర్లుగా కాకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. సంక్షేమ పథకాల్లో భాగస్వాముల్ని చేశారు. గతంలో నేను బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశాం. విదేశీ విద్య లాంటి పథకాలు తీసుకొచ్చాం. కేంద్ర ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న పథకాలను గత ఐదేళ్లు సద్వినియోగం చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, కేంద్రం బీసీల కోసం కేటాయించే ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకుందామన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం నేత గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ, రాష్ట్రంలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ విభాగాల్లో కలిపి 7 లక్షల మంది బీసీ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11 ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు, క్రీమీలేయర్ తొలగింపు, బీసీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, బీసీ, ఓబీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కేదరేశ్వరరావు, జనరల్ సెక్రటరీ లు పి. శ్రీధర్, భూషణ్ రావు, ట్రెజరర్ వై. శంకర్ రావు, 26 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికన్ సామ్రాజ్యవాద ఉగ్ర దాడిని ప్రజాతంత్ర వాదులు వ్యతిరేకించండి

**సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్**

**డోన్ ప్రజా జ్యోతి :** ప్రపంచ దేశాలకు శుద్ధులు చెప్పే అమెరికా యుద్ధాలను నేనే ఆఫ్ చేస్తున్నానని, నేను శాంతిని కోరుకుంటున్నాను అని, నాకు నోబుల్ బహుమతి ఇవ్వాలని సొంత డబ్బా కొట్టుకునేటు వంటి అమెరికా అధ్యక్షుడు ట్రంపు తమ యుద్ధోన్మాదాన్ని ఉగ్రవాద రూపంలో వెనుజులా పై దాడి చేసి నిరూపించుకున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్, చిన్న రహిమాన్, ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం వెనుజులా పై దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అమెరికా గతంలో కూడా మానవ హనన ఆయుధాలు ఉన్నాయంటూ ఇరాక్ పై దాడి చేసి సద్దాం హుస్సేన్ ను క్రూరంగా చంపేసి, ఆ దేశాన్ని ఆక్రమించి, ఆయిల్ సంపదనంతా దోచుకుంటూ ఉంది. గతంలో గడాఫీని కూడా అదే విధంగా హత్య గావించింది. ఉగ్రవాదం పేరుతో ఆఫ్ఘనిస్తాన్ పై దాడి చేసి చివరికి తోక ముడిచింది. నేడు మాదకద్రవ్యాల పేరుతో వెనిజులా యొక్కచమురు సంపద పైన మరియు ఖనిజ సంపద పైన కన్నేసినటువంటి అమెరిక వెనిజుల దేశాన్ని తమ యొక్క ఆయిధ బలంతో ఆక్రమించుకొని,ఆ దేశ అధ్యక్షన్ని మరియు వారి సతీమణిని అక్రమంగా అరెస్టు చేసి తీసుకొని పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. వెనిజులా దేశ సార్వభౌమాధికారి పైన అమెరికా దాడి చేయడం ఐక్యరాజ్యసమితి సూత్రాలకు విరుద్ధం అని అన్నారు.వెంటనే అత్యవసరంగా ఐక్యరాజ్య సమితి సమావేశం నిర్వహించి అమెరికా ఉగ్రవాద దానిని వ్యతిరేకించి, వెంటనే ముదురో ఆయన సతీమణిని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ చర్యను ప్రపంచ దేశాలన్నీ కూడా ఖండిస్తున్నాయి. ప్రజా స్వామ్యవాదులందరూ ఖండిం చాలని వారు కోరారు. ఈ ఉగ్ర దాడిని భారతదేశం ఇంతవరకు ఖండించక పోవడాన్ని సిగ్గుచేటని వారన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దాడి నేడు వెనిజులా రేపు భారత్ పైన కూడా కావచ్చు.కావున వెంటనే ఇటువంటి దాడిని తీవ్రంగా ఖండించాలని వారు అన్నారు. ఛావేజ్ మరణం తర్వాత అధికారంలోకి వచ్చిన ముదురోఆ దేశంలో ఉన్నటువంటి ప్రైవేటు కంపెనీల గుప్పిట్లో ఉన్నటు వంటి చమురు సంపదను జాతీయం చేసి దేశ ప్రజలకు అంకితం చేశారని, ఆ ప్రైవేట్ కంపెనీలన్ని కూడా అమెరికా కంపెనీలు వారికి నష్టం వస్తుందని నేపంతో మాదకద్రవ్యాల బూచి చూపించి ఆ దేశాన్ని ఆక్రమించుకొని ఆ దేశ సంపదను కొల్లగొట్టేందుకు అమెరికా కుట్రలు పన్నిందని వారు అన్నారు.ప్రజాతంత్రయుతంగా ఎన్నికైనటు వంటి ముదురోను అక్రమంగా ఉగ్రవాద దాడిలో అరెస్ట్ చేసి తీసుకెళ్లిన అమెరికా తక్షణమే మధురోకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్, ఖాజా ఉస్సేన్ పాల్గొన్నారు.




# ప్రజాజ్యోతి న్యూస్,సాలూరు మారుమూల గిరిజన గ్రామాలకు 105 కోట్లతో రోడ్లు నిర్మాణం

రాష్ట్ర ఆశ్రమ పాఠశాలల్లో టాయిలెట్స్, ఆర్వో ప్లాంట్స్ కు 37.51 కోట్లు ప్రత్యేక నిధులుఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి జిల్లా వ్యాప్తంగా 4.35 కోట్లుగిరిజన ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల లేమి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని, పార్వతీపురం జిల్లాకు105 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి గారు తెలిపారు. ఈ రహదారులు పూర్తికావడం ద్వారా గ్రామాల మధ్య రాకపోకలు సులు వవుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు 13 00 కోట్ల రూపాయలు కేటా యించి పనులు చేపట్టామని మంత్రి గారు గుర్తు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లోటాయి లెట్స్, బాత్రూంలు, ఆర్వో ప్లాంట్లు,మెస్సుల అభివృద్ధి కోసం పార్వతీపురం జిల్లా మొత్తం: 4.35 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా: 37.51 కోట్లు సాలూరు నియోజకవర్గానికి మాత్రమే:

- 75 బాత్రూంలు ఉ 75 లక్షలు
- 3 ఆర్వో ప్లాంట్లు ఉ 11.50 లక్షలు
- 3 మెస్సులు ఉ 6.60 లక్షలు

మొత్తం: 93 లక్షలుకురుపాం నియోజకవర్గానికి అధికం గా 236 బాత్రూంలు, 4 ఆర్వో ప్లాంట్లు, 6 మెస్సులు మొత్తం: 2.69 కోట్లుపార్వతీపురం నియోజకవర్గానికి 35 లక్షలు, పాలకొండ నియోజకవర్గానికి 39 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.డోలీ రహిత రోడ్ల నిర్మాణం జిల్లా వ్యాప్తంగా 275 పనులు, మొత్తం 104.62 కోట్లు మంజూరయ్యాయి.

- సాలూరు — 23.56 కోట్లు
- కురుపాం — 77.08 కోట్లు
- పార్వతీపురం— 3.98 కోట్లు

సాలూరు నియోజకవర్గంలో పందిరిమావిడివలస, మెట్టవలస, చాకిరేవువలస, కొండం గిపాడు, ఇసుకగుడ్డివలస, మూలవలస, సార్లపాడు, గొల్లపా డు తదితర గ్రామాలకు కలిపి అనే?



# విద్యుత్ ఛార్జీల తగ్గింపు

**: ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**

**డోన్ ప్రజా జ్యోతి :** విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతుందన్నారు.ఃఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికి ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తు.. ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటివి ఎదుర్కొంది. జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకర రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్బాలు పలికారు కానీ, అధికారంలో ఉన్న తన ఐదేళ్ల ఆరాచక పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపాడని అన్నారు. విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అగమ్య గోచరమైన పరిస్థితి నెలకునేలా చేశాడు. కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారు.ఇలాంటి ముర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగుల్చారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణ చేపడుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని హామీ ఇచ్చారు.అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన తరువాత రూ.వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించింది.తాజాగా 2019–2024 మధ్య కాలానికి సంబంధించి రూ. 4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్సీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది.కానీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయం.1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణలే ముఖ్య కారణం.జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.జగన్ రెడ్డి పాలనలో రూ. 5.19 లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుంది.రోజు రోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ను కొనుగోలు చేస్తుంది.అంతే కాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యం ముందుకు సాగుతున్నారు.సోలార్ పవర్ ను ప్రోత్సాహించేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్టాప్లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు.



## ప్రమాదవశాత్తు గాయపడిన ఏసుపాక వెంకట్‌కు టీడీపీ నేతల పరామర్శ

**ఎటపాక,జనవరి 04 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు శనివారం జరిగిన ప్రమాదంలో గాయపడిన గన్నవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏసుపాక వెంకట్‌ను ఆదివారం పార్టీ నాయకులు పరామర్శించారు. భద్రాచలం పట్టణంలో ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన టీడీపీ నేతలు వెంకట్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు.విస్సాపురం మాజీ ఎంపీటీసీ,సీనియర్ నాయకులు నిడద వోలు సూర్యనారాయణ చౌద´రి,రాము చౌదరి,పసుపులేటి రాంబాబు వెంకట్‌ను పరామ ర్శించి ధైర్యం చెప్పారు.ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష స్తూ,అవసరమైతే అన్ని విధాలా పార్టీ తరఫున అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు.నేతల పరామర్శకు స్పందించిన ఏసు పాక వెంకట్ తనను దరించి, పరామర్శించినందుకు కృతజ్ఞ తలు తెలిపారుఈ కార్యక్ర మం లో పలువురు స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీరామగిరి ఆలయ సందర్శన ఓ అద్భుతం..

**సామాజిక సాధికారిత అఖిల భారత కన్వీనర్ శ్యాంజీ..**







**వి.ఆర్.పురం,జనవరి4(ప్రజాజ్యోతి) :** శ్రీరామగిరి,గుడి సందర్శన మహా అనుభూతిని ఇచ్చిందని సాధికారత అఖిల భారత కన్వీనర్ శ్యాంజీ అన్నారు.ఆదివారం శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావుతో కలిసి శ్రీరామగిరిపై కొలువైఉన్న శ్రీ సుందర సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి. శ్రీరామగిరి విశిష్టతను వివరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీరాముని దర్శనంతో అద్భుతమైన ఫీల్ కలిగిందని,అన్నారు.శ్రీరాముడు నడయాడిన ప్రాంతం కావడం,ఈగుడికి ప్రత్యేకమైన చరిత్ర కలిగి ఉండటంతో ఏదో కొత్త అనుభూతిని ఆస్వాదించానని చెప్పారు.మందిరంలో ఎంతో ప్రశాంతత,కొత్త ఆధ్యాత్మికంగా ప్రేరణ కలిగిందని అన్నారు. శ్రీరాముడు, సీతా, లక్ష్మణ,నడయాడిన,పుణ్య గోదావరి,శబరి,సంఘమం మని,ఎంతో పులకరుంచి పోయానని సూచించారు.ఈమారు మూల ప్రాంతంలో అద్భుతమైన పురాతన శ్రీసీతారా ముల దేవాదాయ,పురాతన నిర్మాణం అద్భుతమైన ఆంతరంగిక అత్యాద్మీకాన్ని సంతరించు కుందని,అన్నారు.పై నుండి గోదావరిఃవ్యూc పాయింట్,చూచి తరించి పోయానని వివరించారు.శ్రీ సీతారాముల,ఆలయ విశిష్టతను ప్రాముఖ్యతను అడిగి తెలుసు కున్నారు.ఇబ్బందులు,అడిగి తెలుసుకున్నారు.ఈ శ్రీసీతారాముల దర్శన కార్యక్రమంలో కూటమి నాయకులు,గ్రామపెద్దలు,ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ హాజీ అబ్దుల్ అజీజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సాని సాహెబ్...



**అనంతసాగరం జనవరి 04,ప్రజా జ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్- బోర్డ్ చైర్మన్ షేక్. హాజీ అబ్దుల్ అజీజ్ ని నెల్లూరులోని వారి నివాసంలో అనంతసాగరం మాష్కూర్ అలీషా ఖాదరి దర్గా పీఠాధిపతి సయ్యద్ సాని సాహెబ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఆస్థానే మాష్కూరియా క్యాలెండర్ ను అబ్దుల్ అజీజ్ చేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ముస్లిం వెల్ఫేర్ ప్రెసిడెంట్ జపాన్ షబ్బీర్, షాహుల్, గౌస్ అలీషా మరియు శిష్య బృందం పాల్గొన్నారు..

## విజయవాడ కేంద్రంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ నూతన కార్యాలయం.

**ప్రాజెక్ట్ సీఈవో జన్మే జయ మహా పాత్ర.**



**ముత్తుకూరు, జనవరి 4( ప్రజా జ్యోతి) :** పారిశ్రామిక రంగంలో విద్యుత్ ఉత్పత్తి నందు ప్రత్యేకత చాటుకుంటున్న ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విజయవాడ కేంద్రంగా నూతన కార్యాలయాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకుంది. ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర ఆదివారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన కార్యాలయం ప్రారంభం సంతోషంగా ఉందన్నారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ కీలక రాష్ట్రంగా ఉందన్నారు. 2,640 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో గణనీయమైన భాగం రాష్ట్రంలోని పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు వినియోగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కొత్త కార్యాలయం ద్వారా రాష్ట్రంలో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఉనికి మరింత బలోపేతమై, వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడానికి సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ వృద్ధి ప్రగతికి మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. కార్యకలాపాలకు కీలక కేంద్రంగా వ్యాప్తి చెంది వినియోగదారులకు విశ్వసనీయమైన మరియు స్థిరమైన విద్యుత్ సరఫరాను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. భద్రత, విశ్వసనీయత, స్థిరత్వంపై ప్రత్యేక దృష్టితో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భారత విద్యుత్ రంగంలో ప్రముఖ సంస్థగా నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ విస్తరణ రాష్ట్రం మరియు రాష్ట్ర ప్రజల పట్ల ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ యొక్క నిబద్ధతను స్పష్టంగా చాటుతుందని సీఈఓ అన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**రాయచోటి జనవరి 04 ప్రజా జ్యోతి :** స్థానిక శ్రీ చైతన్య రెసిడె న్షియల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగాని ర్వహిం చారు.ఉమ్మడి కడపజిల్లా డివి జన్ ఏ.జి.ఎం,డి రమణయ్య సిబ్బందికి,విద్యా ర్థులు,వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు.ఆయన ఆదేశాలననుసరించి నిర్వహిం చిన వేడుకలను ప్రాంతీయసం చాలకులు పి.మహబూబ్ బాషా టెంకాయకొట్టి ప్రారంభించారు. సాంప్రదాయం ప్రకారం కొత్త కుండలో పాలుపొంగించి భోగి మంటవేశారు.విద్యార్థులు సాంప్ర దాయ వస్త్రధారణల తోబాటు రైతు లవేషధారణలతో పాఠశాలప్రాంగ ణమంతా,పూరిపాక,పచ్చని తోరణాలు, కోడిపందాలు రంగ వల్లులతో పల్లెటూరివాతావరణం నెలకొంది. భోగిమంట అనంతరం ప్రిన్సిపల్ కళాభారతి వైస్ ప్రిన్సి పాల్స్ జీవానందం,సెలీనా,సను మరియు ఉపా ధ్యాయులు విద్యా ర్థుల తలపై భోగిపళ్లు దోసిట్లతో పోసి ఉత్తమ విద్యా బుద్ధులు సిద్ధిరస్తు అంటూదీవిం చారు. అనంతరం పిల్లలతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. అంత కు ముందు పిల్లలను ద్దేశించి మహబూబ్ బాషా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపల్లెటూరులో మూడురో జులపాటు అత్యంత వైభవంగా జరుపుకునే మొట్ట మొదటిపండుగ సంక్రాంతిని భోగి, కనుమ,సంక్రాంతి పేరుతో ప్రతి ఏడాది జనవరిలో జరుపు కుంటారన్నారు.రైతులు తాము కష్టపడి పండించిన పంటను ఇంటికి తెచ్చుకుని తమనేస్తాలైన ఎడ్లను అందంగా అలంక రిస్తారని పండగ విశిష్టతను పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు వెంకట ేశ్వర్లు,శ్రీనివా సులు,వరప్రసాద్ తోబాటు ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

## భావవ్యక్తీకరణకు భాషలే కీలకం

### భాషోపాధ్యాయ కేలెండర్ ఆవిష్కరించిన ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

### భాషోపాధ్యాయ సంస్థ కాలమానిని ఆవిష్కరణ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 04 :** విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందడానికి భావవ్యక్తీకరణకు భాషలు కీలక పాత్ర పోషిస్తాయని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. భాషోపాధ్యాయ సంస్థ 2026 కేలండర్ ను శ్రీనివాసులు రెడ్డి నంద్యాల పట్టణంలోని ఎన్ జీవోస్ హోమ్ లో ఆదివారం ఆవిష్కరించారు. సంస్థ నంద్యాల జిల్లా అధ్యక్షులు కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఒంటేరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయుల వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడటానికి ఉపాధ్యాయ సంఘాలు కృషిచేయాలని ఆయన కోరారు. భాషోపాధ్యాయులు పాఠశాల సహాయకులుగా ఉన్నతీకరణ పొందడానికి భాషోపాధ్యాయ సంస్థ చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘనేతలు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, విజయభాస్కరరెడ్డి,రామనరసింహ, డా.నీలం వెంకటేశ్వర్లు, భాషోపాధ్యాయ సంస్థ నాయకులు విశ్వనాథరెడ్డి,దామోదర్,భాషా,రఫి,శ్రీవిద్య,శ్రీను, వెంక ట్రాముడు,ప్రవీణ్ కుమార్ ,లింగమయ్య, రబ్బాని,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తట్రకల్లు అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన యువనేత ప్రణయ్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** వజ్రకరూరు మండలం తట్రకల్లు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సభ్యుడు అశోక్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర జోనల్ ఇన్చార్జి ప్రణయ్ రెడ్డి తట్రకల్లు గ్రామానికి వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలతో కలసి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు అన్ని విధాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారికి తెలియజేశారు.

## అనారోగ్యంతో కోడి రామన్న మృతి.

### నివాళులుర్పించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు జనవరి:4(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండలం కేంద్రం నందు ఉన్న ఎస్సీ కాలనీలో టిడిపి కార్యకర్త పెయింటర్ రవి, తండ్రి కోడి రామన్న, అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ షఫీ, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల టిడిపి మైనార్టీ సెల్ మెహబూబ్, రాళ్లపల్లి రామకృష్ణ, నారాయణస్వామి, హరికృష్ణ, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.


# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి!!

### అఖిలపక్ష కమిటీ డిమాండ్

**రాయచోటి జనవరి 04 ప్రజా జ్యోతి :** రాయచోటి కేంద్రం గా 14 మండలాలను కలుపుకొని రాయచోటి నీ ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎన్జీవో హోమ్ లో ఆదివారం ఉదయం అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమై అన్నమయ్య జిల్లా మూడుముక్కలైన తర్వాత రాయచోటికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు.మూడున్నర సంవత్సరాలు పాటు జిల్లా కేంద్రంగా కొనసాగిన రాయచోటి భవిష్యత్తును ప్రభుత్వం ఎటూ కాకుండా అగమ్య గోచరంగా చేసిందని రాయచోటికి జరిగి న ఘోరమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయచోటిలో ఇప్పటికే కలెక్టర్ ఆఫీసు బంగ్లా ఎస్పీ ఆఫీసు బంగ్లా లతోపాటు సుమారు 70 రకాల ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటి కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అంతేకాకుండా జిల్లా కేంద్రం ఉందని భరోసాతో అన్ని వర్గాలు రంగాల ప్రజలు గ్రామాలలో ఆస్తులు సైతం అమ్ముకొని రాయచోటి కేంద్రంలో నివాసాలు కొనుగోలు చేయడం స్థలాలు కొనుక్కోవడం జరిగిందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలందరికీ కూడా తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష కమిటీ విమర్శించింది. గత ఎన్నికల సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగి స్తామని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మారని అన్నారు. రాయచోటి ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే సుదూర ప్రాంతంలో ఉన్న మదనపల్లెలో రాయచోటిని విలీనం చేయడం ఈ ప్రాంత వాసులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దడానికి రాయచోటి కేంద్రానికి సమీపంలోనే ఉన్న కడప జిల్లాలోని సుండుపల్లి వీరబల్లి చక్రాయపేట మదనపల్లి జిల్లాలోని కేవీ పల్లి కలకడ గుర్రంకొండ పెద్దమండెం అనంతపురం జిల్లాలోని ఎన్ పి కుంట మండలాలతోపాటు రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు చిన్నమండెం సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల తోపాటు 14 మండలాలను రాయచోటి కేంద్రంతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మండలాలన్నీ కూడా రాయచోటికి కేవలం 30 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్నాయని ఈ మండలాల ప్రజలందరూ కూడా అన్ని రకాల పనులకు ఇతర అవసరాలకు రాయచోటిని ఆశ్రయిస్తుంటారని భౌగోళికంగా కూడా శేషాచల అటవీ ప్రాంతానికి పడమటి ప్రాంతానికి ఈ మండలాలు చెందుతాయని వారన్నారు. ఈ సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ పి టి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వ ర్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు లోక్సత్తా గిరిబాబు యాదవ్ ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్, రజక సంఘం శ్రీనివాసులు రమేష్ రమణ ఎంఐఎం పార్టీ ఎం ఖాదర్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై కృష్ణ లంబాడి సంగం శంకర్ నాయక్ ఎస్ టి యు నాయకులు వై విశ్వనాథరెడ్డి హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రెడ్డి అప్ప రెడ్డి కాంగ్రెస్ పార్టీ మన్సూర్ అలీ ఖాన్ ఎం వెంకటరమ జనసేన పార్టీ రియాజ్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం సహారా వెల్ఫేర్ అసోసియేషన్ అఫ్తాబ్ ఐ ఏ ఎల్ న్యాయవాదులు డి నాగమణి నిరంజన్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ కె విక్రమ్ ఆర్ అమీర్ భాష బహుజన రక్షణ సమితి నాయకులు నాగార్జున ఉపాధ్యాయులు రెడ్డన్న ఎస్ జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు. 6 న ఉద్యమ కార్యాచరణ సమావేశం ఈనెల 6 వతేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణ ప్రముఖులతో పాటు అఖిలపక్ష కమిటీ నాయకులను రాయచోటి అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సమావేశపరిచి 14 మండలాల తో కలిపి రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ఏర్పాటు చేయాలని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు



# శ్రీ శ్రీ సాయిబాబా స్వామికి అభిషేకం,అర్చన,ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దంపతులు





**చిన్నమండెం జనవరి 04 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లిలో మంత్రి గారి స్వగృహం నందు లోక కల్యాణం కోసం శ్రీ సాయిబాబ వారికి విశేష పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖామాత్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు లోకకళ్యాణార్థం శ్రీ సాయిబాబా వారికి విశేష పూజా కార్యక్రమములు జరిగినవి. ఇందులో భాగంగా మొదట గణపతి పూజా అనంతరం సాయిబాబా వారి పాలరాతి విగ్రహానికి విశేష ద్రవ్యాలతో అభిషేకం.మరియు అర్చన అనంతరం కర్నూలు నుండి వచ్చిన బాబా భజన బృందం వారిచే భజన కార్యక్రమములు జరిగినవి.పై పూజలు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఇ ఓ మరియు ఉపప్రధాన అర్చకులు ఎం.శంకరయ్యస్వామి, మహన్యాస పరాయణదార్ ఎం.రాచయోగీశ్ స్వామి,పరిచారిక రాచయ్య స్వామి వార్ల నిర్వహణలో పూజలు జరిగినవి, సాయిబాబా వారి పూజా భజన కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొని శ్రీ సాయిబాబా వారి అభిషేక తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అనుగ్రహాన్ని పొందడం జరిగింది. అనంతరం కార్యక్రమములో పాల్గొన్న జనులందరికీ మంత్రి వర్యులు అన్నప్రసాద వితరణ చేశారు.

## వెంకటేశ్వర స్వామి వారి వెండి చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 04 :** ఆళ్లగడ్డ తాలూకా చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వెండి చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద రూ.14.76 లక్షల విలువైన వెండిని స్వాదీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున ఆళ్లగడ్డ డిఎస్పీ కార్యాలయంలో మీడియా ముందు నిందితులను హాజరు పరిచారు. అనంతరం మీడియా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ. ఆలయ అర్చకుడు కిషోర్ శర్మ, మాజీ ఈ.వో భాగవతం వెంకట నరసయ్య,దూదేకుల పెద్ద హుస్సేనయ్య అనే వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. అర్చకుడు కిషోర్ శర్మ స్వామివారి నిజమైన ఆభరణాలను చోరీ చేసి విక్రయించి వాటి స్థానంలో గిల్టు నగలను ఉంచినట్లు వైకుంఠ ఏకాదశి రోజున బయటపడడంతో ప్రస్తుత ఆలయ ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కేవలం వారం రోజుల లోపే కేసును చేదించి స్వామి వారి వెండిని రికవరీ చేసేందుకు కృషి చేసిన ఆళ్లగడ్డ డి ఎస్ పి కె. ప్రమోద్, రూరల్ సీఐ బి.వి. రమణ, చాగలమర్రి ఎస్ ఐ సురేష్ లను ఎస్పీ అభినందించారు. నిందితులను జ్యూడిషల్ రిమాండ్ కు పంపుతున్నట్లు ఎస్పీ సునీల్ షోరాణ్ తెలిపారు.

## దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### -కారుమంచి మల్లికార్జున,కారుమంచి బసవరాజు



**నందవరం,జనవరి 04 (ప్రజా జ్యోతి):** నందవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకులు కబ్జాదారుడు చిన్న మల్లన్న గౌడ్ కుటుంబ సభ్యులు నుండి మాకు ప్రాణహాని ఉంది మాకు రక్షణ కల్పించాలని కారుమంచి మల్లికార్జున, కారుమంచి బసవరాజు లు కోరారు. పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ నందవరం గ్రామానికి చెందిన మేము వృత్తిరీత్యా వంట మనిషిగా,వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తునమని గ్రామంలోని లింగాయత్ కాలనీలో 1/229 ఇంటి నెంబర్ మీద అసెస్మెంట్ నెంబర్ కింద మూడున్నర సెంట్లు స్థలం వారసత్వ గా రావడం జరిగిందని ఈ స్థలానికి సంబంధించినటువంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు,ఇంటిగుత్త పత్రాలు మా దగ్గర ఉన్నాయని అయితే ఈ స్థలం మీది కాదు మాది అంటూ చిన్న మల్లన్న గౌడ్,పెద్ద మల్లన్న గౌడ్,పంపమ్మ కుటుంబ సభ్యులు చంపివేస్తామని మమల్ని బెదిరిస్తున్నారాని మాకు వారి నుండి ప్రాణహాని ఉందని ఈ సమస్యను ప్రజా దర్బారులో కూడ అనేక సార్లు పిర్యాదు చేశామని అయినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మా పెద్దల నుండి వారసత్వం గా వచ్చిన ఆస్తి కాబట్టి మా స్థలం మాకు ఇప్పించాలని లేనిపక్షంలో జనవరి ఏడవ తేదీ నుండి స్థానిక నందవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు సామూహిక రిలే నిరాహార దీక్షలకు కూర్చుంటామని డిమాండ్ చేశారు.అప్పటికి మాకు న్యాయం జరగకపోతే మంత్రి నారా లోకేష్ ద్రుష్టి కి తీసుకెళ్తామన్నారు.కొత్త పార్టీ కార్యాలయం కు సవాలుగా మారక ముందే పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కరిస్తే బాగుందని ప్రజలు సైతం చర్చించుకుంటున్నారు.

## వివోఏ ఎంపికలో అన్యాయం చేశారు.

బొంతువారి పేట డ్వాక్రా సంఘసభ్యులు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి రిపోర్టార్ జనవరి 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం సుమారు 30 సంవత్సరాలుగా డ్వాక్రా సంఘ వివోఏ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ,డ్వాక్రాసంఘాల బలోపేతానికి పల్లంకురు ప్రాంతంలో ఎనలేని కృషి చేసిన డెక్కల మంగాదేవి అనుకోని హఠాత్పరిణామం వల్ల ఇటీవల సంవత్సర క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. అప్పటినుండి ఆప్రాంత పరిధిలో గల డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు పక్కసంఘాల వివోఏలు చూడడం జరుగుతుంది. వివోఏ మృతితో శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులు, ఆరు నెలల తర్వాత డెక్కల మంగాదేవి స్థానంలో ఖాళీగా వున్నా పోస్టును భర్తీచేస్తే కుటుంబ సభ్యులకుమాత్రమే ఇవ్వాలని 30 సంఘాల ప్రతినిధులు మండలం మహిళా సమైక్యకు,ఉన్నతఅధికారులకు, నాయకులకు,గ్రామసర్పంచ్లకు తెలియచేసినప్పటికి పట్టించుకోలేదు సరికదా, మృతురాలు అనేక తప్పిదాలు చేసిందనడం దారుణం అని ఆదివారం డెక్కల మంగాదేవి కుటుంబసభ్యులు మరియు డ్వాక్రా సంఘసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.పల్లంకుర్రు వివోఏ ఎంపికలో అర్హత ప్రమాణాలు పాటించకుండా,మెజారిటీ గ్రూపు సభ్యుల వినతులు స్వీకరించకుండా,గ్రామ పెద్దలకు తెలియజేయకుండా,రాజకీయ దురుద్దేశంతో సిసి రఘురాం, ఏపిఎం శ్రీనివాసరాజు అర్హతలేని వివోఏ ను డెక్కల మంగాదేవి స్థానంలో ఎంపిక చేశారని కోడలు వాపోయారు.మానవతా దృక్పథంతో మండలమహిళా సమైక్య యానిమేటర్లు,సీసీలు,ఎపియం మరియు ఉన్నతాధికారులు ఆలోచనచేసి ఎన్నాళ్ళు డ్వాక్రా సంఘాన్ని నమ్ముకుని, కుటుంబాన్ని పోషించుకున్న డెక్కల మంగాదేవి కుటుంబానికి అండగా ఉండలాని పల్లంకుర్రు పరిధిలో గల, బొంతువారిపేట వివిధ సంఘాల గ్రూప్ సభ్యులు,కుటుంబ సభ్యులు ఆదివారం మీడియాకు తెలియచేసారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎం.ఎస్.ఎస్ యూత్

– అపదలో ఉన్న కుటుంబానికి రూ. 43,100 ఆర్థిక సహాయం అందజేత






**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదలవలస మండలం, సైలాడ పంచాయితీ, సైలాడ గ్రామానికి చెందిన పసుపురెడ్డి గోపి ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులకు గురి అవుతున్న అతనిని చూసి ఏం.ఎస్.ఎస్ యూత్ ముందుకొచ్చారు.బాధాకర సమయంలో మనవాడు అనే భావంతో,మన బాధ్యత అనే ఆలోచనతో ఏం.ఎస్.ఎస్ యూత్ సభ్యులు ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ వంతు సహాయాన్ని అందించిన సైలాడ, కుమ్మరిపేట ,దివంజి పేట గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరికి యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారం బాధలో ఉన్న ఒక కుటుంబానికి ఆశగా నిలిచిందన్నారు.ఈ మానవత్వపు ప్రయత్నం ద్వారా సేకరించిన సుమారు 43,100 రూపాయలను సైలాడ గ్రామ పెద్దలు ,ఎం.ఎస్.ఎస్ యూత్ సమక్షంలో ఆదివారం నాడు బాధిత కుటుంబానికి అందజేశారు. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదని ,ఒక కుటుంబానికి ఇచ్చిన ధైర్యం, భరోసా, మనవాళ్లం అనే భావన అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న నాగవంశం కళ్యాణ మండపానికి నిధులు కేటాయించాలి

– బీసీ సంక్షమ శాఖా మంత్రికి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ ఎన్టీఆర్ నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న నాగవసంహం కళ్యాణమండపం నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని బిసిభవన్ నందు రాష్ట్ర బిసి సంక్షమ మరియు చేనేత పరిశ్రమల శాఖా మంత్రి సవితకి ఆంధ్రప్రదేశ్ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు , డైరెక్టర్ మొకర.ఆది బాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ఈ కళ్యాణ్ మండపం నిర్మాణం పేద ,మధ్య తరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సామాజిక కార్యక్రమాలు ,వివా హాలు ,సమావేశాల నిర్వహణకు ఈ కళ్యాణమండపం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయం అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ విషయం పై బీసీ శాఖా మంత్రి సవిత సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్లో గత కొంతకాలంగా ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా లేనందువలన వాహనదారులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిగ్నల్స్ కు మున్సిపాలిటీ ప్రత్యేక నిధులు కేటాయించారు. ఆ నిధులతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి శనివారం నాడు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆర్డీవో చంద్రమోహన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ లింగప్ప రూరల్ సీఐ కృష్ణయ్య మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు చంద్రబాబు మరణ శాసనం

**రేవంత్ రెడ్డి మాటలతో బయటపడ్డ బాబు ద్రోహం**

**స్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ కి మంగళం**

**శాసనసభ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి నోట వాస్తవాలు**

**తన వ్యాఖ్యలపై నిజనిర్ధారణకు సైతం సిద్ధమన్న రేవంత్ రెడ్డి**

**చంద్రబాబు తప్పుకి నిష్కృతి లేదు**



హైదరాబాద్ లోని తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీ కాంత్రెడ్డిరాయలసీమ లిప్టు ఇరిగేషన్ స్కీమ్ ఆపింది చంద్రబాబే పర్యావరణ అనుమతులు పేరుతో సాకు లు కేసులకు భయపడి ఏపీ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు :స్పష్టం చేసిన మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలమైన బాబుతీవ్రంగా మండిపడ్డ గడికోట శ్రీకాంత్ రెడ్డిచంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటిగండంగతంలో ఆల్మట్టి డ్యామ్ నిర్మాణ సమయం లోనూ బాబు మౌనం ఇప్పుడు మరలా ఎత్తు పెంచుతున్నా నోరు మెదపని చంద్రబాబుస్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు గండికూటమి ప్రభుత్వ తీరుపైశ్రీకాంత్రెడ్డితీవ్రఆక్షేపణ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే వైయస్సార్సీఎధ్యేయం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాల్సిందే రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దుతేల్చి చెప్పిన గడికోట శ్రీకాంత్ రెడ్డిహైదరాబాద్ జనవరి 04 ప్రజా జ్యోతి రాయలసీమ ఎత్తిపో తల పథకాన్ని నిలిపివేయడం ద్వారా... సీఎం చంద్రబాబు రాయలసీమకు మరణశాసనంరాస్తున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ ఫ్ట్ స్కీమ్ కి చంద్రబాబు మంగళం పాడారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. చంద్రబాబు తప్పుకి నిష్కృతి లేదని ధ్వజమెత్తారు. కేవలం స్వప్రయోజనాల కోసమే పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబే రాయలసీమ లిప్టు ఇరిగేషన్ స్కీమ్ నిపివేశాడని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటిగండమేనన్న శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన... రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై చంద్రబాబు మొదటి నుంచీ వ్యతిరేకత కనబరుస్తున్నాడు. ఈ ప్రాంతానికి కేటాయించిన ఎయిమ్స్, లా యూనివర్సిటీ, హైకోర్టులను అమరావతికి తరలించుకుపోయాడు. రాయలసీమ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత నాయకులు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలి. వైయస్ జగన్ ఏపీ ప్రయోజనాల కోసం తాపత్రయపడి రాయలసీమ ఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక ఆయనతో మాట్లాడి ప్రాజెక్టును నిలుపుదల చేయించినట్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్వయంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడటమే కాకుండా తన మాటలపై నిజనిర్ధారణకు అన్ని పార్టీల నుంచి నాయకులను పంపిసానని కూడా సవాల్ చేశాడు. చంద్రబాబు కారణంగానే రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు ఆగిపోయిందని తేటతెల్లం అయ్యింది. చంద్రబాబు చేసిన పాపానికి రాయలసీమ ప్రాంతంతోపాటు ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లా ప్రజలు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాయలసీమ ఎత్తిపోతలకు చంద్రబాబే మరణశాసనం రాశాడని స్పష్టంగా తేలిపోయిం కాబట్టి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం ఈ ప్రాంతానికి చెందిన నాయకులు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయా. పదవులు ముఖ్యంకాదు, రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేయాలి. ఇప్పటికైనా చేసిన తప్పుకి బాధ్యత వహించి రాయలసీమ ప్రాజెక్టును చంద్రబాబు తక్షణం పూర్తి చేసేవరకు వదిలే ప్రసక్తే లేదు. ఖి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ పైనున్న రాష్ట్రాలు సాగునీటి ప్రాజెక్టులు కట్టుకుంటూనే ఉన్నాయి. గతంలో కర్నాటక రాష్ట్రం ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే చంద్రబాబు మౌనం వహించాడు. ఇప్పుడు మళ్లీ ఎత్తు పెంచుతున్నా పట్టించుకోవడం లేదు. నీటి కేటాయింపుల కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు ఏపీ తరపున వాదనలు వినిపించడం లోనూ చంద్రబాబు ఫెయిలయ్యాడు. అడుగడుగునా తన సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టు పెడుతూనే ఉన్నాడు. ఇలాంటి చంద్రబాబును గెపించినందుకు రాష్ట్ర ప్రజలు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రా తెలంగాణ రెండు ప్రాంతాలకు మంచి జరగాలని వైయస్సార్సీపీ ప్రభుత్వం ఆలోచించింది. తెలంగాణ నాయకులు కూడా రాయలసీమ ప్రాంత ప్రజల గురించి ఆలోచించా. పాలమూరు– రంగారెడ్డి చేసుకుంటూ ఏపీలో రాయలసీమ ఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకు మద్ధతివ్వా. కమీషన్ల కోసం కక్కుర్తి పడి పోలవరం ప్రాజెక్టును నాశనం చేస్తే, వైయస్ జగన్ గారు సీఎం అయ్యాకనే కేంద్రంతో మాట్లాడి మళ్లీ గాడినపెట్టారు. నిధులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. రాయలసీమ ప్రాజెక్టును వ్యూహాత్మకంగా పక్కనపెట్టి బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన చంద్రబాబు, కొన్ని రోజులు హడావుడి చేసి దాన్ని కూడా అటకెక్కించాడు. ఖి నీటి హక్కులను కాపాడుకోవడానికే రాయలసీమ లిఫ్ట్ స్కీం శ్రీశైలం జలాశయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల ఉమ్మడి ప్రాజెక్టు. సీమ ప్రాజెక్టులకు సాగునీరివ్వడం కోసం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ను 841 అడుగుల ఎత్తులో అమర్చారు. శ్రీశైలంలో 880 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుం. 854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు, 841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే అవకాశం ఉంటుం. శ్రీశైలంలో 841 అడుగుల కంటే గువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేం. కానీ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అనుమతి తీసుకోకుండా 2015లో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరురంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాటి చంద్రబాబు సర్కార్ అడ్డుకోలేదు. ఇలా తెలంగాణ సర్కార్ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నా సరే వాడుకోలేని దుస్థితి నెలకొం. వర్షాభావ పరిస్థితుల్లో రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగు నీటి మాట దేవుడెరుగు.. గుక్కెడు తాగు నీటికి సైతం తల్లడిల్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంటోంది. ఖి రోజూ 3 టీఎంసీలు తరలించేలాఇలాంటి దుర్భర పరిస్థితుల నుంచి రాయలసీమను కాపాడుకునేందకు రోజుకు 3 టీఎంసీలు తరలించేలా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నాటి సీఎం వైయస్ జగన్ గారు ప్రారంభించారు. ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులు కూడా తీసుకొచ్చారు. కానీ పర్యావరణ అనుమతులు లేవనే కారణం చూపెట్టి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలను పక్కన పెట్టేసిం. చంద్రబాబు తన కేసులకు భయపడి పూర్తికావొచ్చిన దశలో ఉన్న ప్రాజెక్టును నిర్ధాక్షిణ్యంగా పక్కనపెట్టి రాయలసీమకి మరణశాసనం రాశాడని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటల ద్వారా ప్రజలకు అర్థమైపోయిం. చంద్రబాబు చేసిన ఈ పాపానికి ఏకంగా రాజకీయాల నుంచి వైదొగినా చేసిన పాపం పోదు. రాయలసీమ మీద చంద్రబాబు ఎప్పుడూ ద్వేషపూరితంగానే వ్యవహరిస్తున్నాడు. వైయస్సార్సీపీ తీసుకొచ్చిన లా యూనివర్సిటీని, హైకోర్టును అమరావతికి తరంచాడు. కేంద్రం అనంతపురంకి ఎయిమ్స్ ఆస్పత్రిని కేటాయిస్తే మంగళగిరికి తరలించుకపోయాడు. తెలంగాణలో పాలమూరు జిల్లా కరువును పారదోలడానికి అక్కడి పాలకులు ప్రయత్నిస్తుంటే చంద్రబాబు మాత్రం రాయలసీమలో పుట్టి ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నాడని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. వైయస్ జగన్, రేవంత్రెడ్డిల మాదిరిగా తాము ప్రాతినిథ్యం వహించే ప్రాంతానికి మేలు చేయాలని ఆలోచించకుండా, చంద్రబాబు నిర్ధాక్షిణ్యంగా రాయలసీమను చంపేస్తున్నాడని ఆక్షేపించారు. ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర హక్కుల విషయంలో రాజీ పడడం ద్వారా... ఏకంగా రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు తెరలేపడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 8న గన్నవరం మహాసభను జయప్రదం చేయాలి ఉ సీపీఐ పిలుపు



**కూనవరం,జనవరి 04 (ప్రజాజ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 8వ తేదీన ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో నిర్వహించనున్న శత జయంతి మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ డివిజన్ కమిటీ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా ఆదివారం కూనవరం లోని పార్టీ కార్యాలయంలో గన్నవరం ఎంపీటీసీ కంతేటి రాజు అధ్యక్షతన డివిజన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముంపు మండలాల డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు మాట్లాడుతూ,"దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో దశాబ్దాల పాటు భూపోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాల భూములను పేద గిరిజనులకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదేనని తెలిపారు.అలాంటి చారిత్రక పార్టీ శత జయంతి ఉత్సవాలకు ప్రజలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య,జాతీయ కార్యవర్గ సభ్యులు కే. రామ కృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు తదితర ప్రముఖ నేతలు హాజరవుతారని తెలిపారు.అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి కట్ ఆఫ్ డేటుగా 10-10-2022ను నిర్ణయించడం వల్ల 18 ఏళ్లు నిండిన అనేక మంది నిర్వాసితులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఏ రోజైతే నిర్వాసితులను తరలిస్తారో ఆ తేదీ వరకు 18 ఏళ్లు నిండిన అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గ, జుత్తుక సూర్యచంద్రరావు, ఎటపాక కార్యదర్శి ఎలిశాల నాగరాజు, వి.ఆర్.పురం కార్యదర్శి కర్నాటి ఏసు, చింతూరు కార్యదర్శి తుర్రం మురళి, సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్, రమణ, సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేస్తే సీమ ఎడారి ప్రాంతం అవుతుంది

డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 04 :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేస్తే రాయలసీమ ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారుతుందని వైసీపీ పార్టీ ఆళ్లగడ్డ ఇంటలెక్చువల్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 3న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షగా ఒక ప్రకటన చేయడం జరిగిందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే ఆపేయాలని తాను స్వయంగా ఏ.పీ సీఎం చంద్రబాబును కోరగా ఆయన తనకు స్పష్టంగా హామీని ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఇదే జరిగితే రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలకు సాగునీరు తాగునీరు ఆగిపోతుందని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం చీకటి ఒప్పందాలకు ఇది ఒక పరాకాష్ట అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసి అయినప్పటికీ రాయలసీమ సాగునీరు తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని శీలం విమర్శించారు.

## ఘనంగా టీడీపీ బద్వేల్ ఇంచార్జి రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు





**బద్వేల్ జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం నాడు బద్వేల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా టిడిపి కార్యాలయం నుండి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. తర్వాత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్ డ్వాక్రా బజార్ ఏర్పాట్ల పరిశీలన భద్రతకు ప్రాధాన్యం

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు జనవరి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

గుంటూరు నగరంలో జనవరి 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి సరస్ (అఖిల భారత డ్వాక్రా బజార్) ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ పరిశీలించారు. నర్సరావుపేట రహదారిలోని రెడ్డి కళాశాల ఎదురుగా ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రదర్శన శాల ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎస్పీ పాల్గొని, పోలీస్ శాఖ తీసుకునే భద్రతా చర్యలు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై సూచనలు చేశారు. కార్యక్రమ నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు.సందర్శకుల రద్దీని ముందుగానే అంచనా వేసి, అందుకు అనుగుణంగా స్టాళ్ల ఏర్పాటు జరగాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, పెద్ద స్టాళ్లకు స్పష్టమైన ప్రవేశఉనిష్క్రమణ మార్గాలు కల్పించాలని తెలిపారు. వాహనాల రద్దీ నివారణకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు కేటాయించడంతో పాటు, ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చేపడతామని ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఈ సరస్ బజార్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. గుంటూరు మిరపకు గుర్తుగా మి రపకాయ ను మాస్కాట్‌గా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. దేశం నలుమూలల నుంచి స్వయం సహాయక సంఘాల ఉ త్పత్తులు ప్రదర్శన, విక్రయాలకు అందుబాటులో ఉంటా యని చెప్పారు.హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, గృహో పకరణాలు, ఆరా గనిక్ ఫుడ్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల పార్క్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలిపారు. మొత్తం 300 స్టాళ్లలో 150 ఇతర రాష్ట్రాలకు, 150 ఆంధ్రప్రదేశ్‌కు చెందినవిగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, సౌత్ డీఎస్పీ భానోదయ, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, నల్లపాడు సీఐ వంశీధర్ తదితర పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి వారికి నూతన వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే బీవీ.

## ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**ఎమ్మిగనూరు జనవరి 04(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని తేరు బజార్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి దర్శించి, ఎమ్మిగనూరు జాతర సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నూతన వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జాతరను భక్తులకు సౌకర్యవంతంగా, శాంతియుతంగా మరియు ఘనంగా నిర్వహించేందుకు భద్రతా ఏర్పాట్లు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలు తదితర అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో జాతరను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గడప గడపకు భారత రాజ్యాంగం పౌరహక్కుల పై అవగహన




**ఐ పోలవరం ప్రజాజ్యోతి రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: ఐ.పోలవరం మండలం టి. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని దుప్పుల లంక లో గడపగడపకు భారత రాజ్యాంగం కార్యక్రమం పెనమల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పౌరహక్కులను కాపాడే భారత రాజ్యాంగాన్ని పరిరక్షంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని నియోజకవర్గ రాజ్యంగ పరిరక్షణ సమితి పేర్కొంది.ఈ సదస్సునుద్దేశించి కమిటీ అధ్యక్షుడు పెనుమాల సుధీర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు మరియు స్త్రీలు తమ హక్కులను తెలుసుకుని రాజ్యాధికార కాంక్ష దిశగా అడుగులు వేయాలని సూచించారు.దేశంలోను, రాష్ట్రంలోనూ దళిత, బహుజనులపై నిత్యం జరిగే దాడులను తిప్పి కోటాలంటే ఆయా వర్గాలు రాజ్యాధికారం ఛేజిక్కించుకునేందుకు ఐక్యం కావాలన్నారు. అంతే కాకుండా బడుగు, బలహీన వర్గాలు విద్యావంతులైనపుడే మార్పు సాకరమౌతుందన్నారు. అలాగే ఎస్ సి /ఎస్ టి కోసం కేటాయించిన ఉప ప్రణాళికా నిధులను ఆయా వర్గాల అభివృద్ధికే కేటాయించి, వెచ్చించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామ పెద్దల సమక్షంలో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహనికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుంచె చిన బాబు, వాకపల్లి వెంకట రత్నం, పాము అర్జున్, శరత్ లతో పాటు గ్రామానికి చెందిన బుడితి ముత్యాల రావు, మెల్లం అప్పారావు, కమిడి రఘు, చీకురుమిల్లి శ్రీను లతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

# .సాయం కోరగానే స్పందించే వ్యక్తులలో జోడాల వెంకట్ ఒకరు.

జోడాల వాట్సప్ మిత్రబృందం సాయానికి హేట్సాప్

ప్రస్తుతం తన వాట్సప్ ద్వారా ఇప్పటికే పదుల సంఖ్యలో సాయం అందిస్తున్న వెంకట్

రక్త దాన మరియు ఆర్థిక సహాయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈయన...

వాట్సప్ మిత్ర బృందాన్ని ఏర్పాటు చేసుకొని తనదైన సహాయంతో సాయం చేస్తూ ఉంటారు.



**జనవరి.. 4( ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి) :** గోపాలపురం,తాళ్లపూడి, కొవ్వూరు,పోలవరం మండలాలలో సాయం కోరగానే స్పందించే వ్యక్తులలో జోడాల వెంకట్ ఒకరు.ఆయన చేయడమే కాకుండా వారి కుటుంబం ద్వారా కూడా అనేక మంచి పనులు చేస్తున్నారు. ప్రస్తుతం తన వాట్సప్ ద్వారా ఇప్పటికే పదుల సంఖ్యలో సాయం అందిస్తూ, రక్త దాన మరియు ఆర్థిక సహాయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈయన వాట్సప్ మిత్ర బృందాన్ని ఏర్పాటు చేసుకొని తనదైన శైలి లో సాయం చేస్తూ ఉంటారు. పోలవరం గ్రామం కార్మెల్ పురం నందు అభిమల్ల సత్యనారాయణ,బాపనమ్మ వారి ఇల్లు కాలి సర్వం కోల్పోయిన వారి కుటుంబానికి జోడాల మిత్ర బృందం ఒక బీరువా,మంచం, ఫ్యాన్ ,రైస్ బాగ్ అందించారు. వారి మిత్రులు వెంకట్రావు,డాక్టర్అన్నపూర్ణ, వ్యవసాయ సహాయకులు సురేష్, ఏపీఎన్జీవో నాయకుడు కుమార్,రవి శంకర్,రాధాకృష్ణ,రామలక్ష్మ రామకృష్ణ ,మనిధర్ ఆదిలక్ష్మ, మద్దాలి హనుమంతరావుహరీష్,రామ్మోహన్‌యమున, వారణాశిరవికృష్ణఇలా అందరూ వేసిన అమౌంట్ తో వస్తువులు కొని క్షతగాత్ర కుటుంబానికి అందించినట్లు జోడాల వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ నాగరాజు, ట్రస్ట్ సభ్యులు కిషోర్, డాన్, రామ్ తేజ,గౌతం క్షతగాత్ర కుటుంబ సభ్యులు హరేరామ్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను ఖండిస్తున్నాం

## డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.



**బద్వేల్ జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** వెనిజులా అధ్యక్షుడికి వ్యతిరేకంగా అమెరికా మరియు దాని మిత్రదేశాలు సాగిస్తున్న అప్రజాస్వామిక చర్యలను, అక్రమ అరెస్టుల కుట్రలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది అని జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ప్రకటనలో తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దేశంపై అమెరికా సాగిస్తున్న ఆధిపత్య ధోరణి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్నిమాట్లాడుతూ.... వెనిజులా ప్రజల తీర్పును గౌరవించకుండా, అక్కడి ప్రభుత్వాన్ని కూలదోయాలని అమెరికా ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతం. వెనిజులాలోని సహజ వనరులను, ముఖ్యంగా చమురు నిల్వలను హస్తగతం చేసుకోవడమే లక్ష్యంగా అమెరికా ఈ తరహా అక్రమ ఆంక్షలకు మరియు కుట్రలకు పాల్పడుతోంది. వెనిజులా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ మదురో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూడటం అమానుషం. వెనిజులా అంతర్గత విషయాల్లో అమెరికా జోక్యాన్ని వెంటనే నిలిపివేయాలి. తమ నాయకుడిని ఎన్నుకునే హక్కు కేవలం వెనిజులా ప్రజలకు మాత్రమే ఉంది. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వెనిజులా యువతకు, ప్రజలకు ఊఫీ× తన సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తోంది అని తెలిపారు. ?వెనిజులా గడ్డపై అమెరికా పెత్తనం సాగనివ్వబోమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభ్యుదయ శక్తులు ఈ అన్యాయాన్ని ఎదిరించాలని పిలుపునిస్తున్నామన్నారు.

# సీనియర్ విలేకరి నేలటూరి సత్యనారాయణ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే చిర్రి



**జనవరి.. 3 (ప్రజాజ్యోతి / జీలుగుమిల్లి ) :** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి నేలటూరి సత్యనారాయ ఇటీవలే మరణించడం తో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం స్వయం గా వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు.వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,కోలా మధు, చామన శేఖర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వెళ్లే.. వరరామచంద్రాపురం,భక్తులకు విజ్ఞప్తి!..

## జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..




**వి.ఆర్.పురం,జనవరి4(ప్రజాజ్యోతి)**మేడారం జాతర వెళ్లే భక్తులకు విజ్ఞప్తి,జనవరి 28 గద్దెపైకి సారాలమ్మ రాక,జనవరి 29గద్దెపైకి సమ్మక్క రాక,జనవరి 30 భక్తుల మొక్కులు,జనవరి 31 దేవతల వన ప్రవేశం,తెలంగాణ రాష్ట్రంలో,ములుగు జిల్లా, తాడ్వాయి మండలం,మేడారం గ్రామంలో మహా జాతర జరుగుతుందని,ప్రభుత్వం వారు సూచించిన మార్గాల్లో వెళ్లి దర్శనం చేసుకోవాలని సూచించారు.చిన్న పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని,స్నాన ఘట్టాల వద్ద ప్రభుత్వం వారు సూచించిన నియమాలు పాటించాలని,మొక్కులు చెల్లించే దగ్గర విధిగా ఉండాలని,వాహనాలు స్పీడ్ కంట్రోల్ తప్పని సరిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులు ఎవరి సామాన్లు వారే జాగ్రత్తలు చూసుకోవాలని అన్నారు .మహాజాతర మహా అద్భుతం,మూడేళ్లకు ఒకసారి దర్శనం చేసుకొని పునీతులు కావాలని ఆకాంక్షించారు. మీప్రయాణం,మీజాగ్రత్త,ముఖ్యంగా కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని పుణ్య కార్యక్రమాలు నిర్వహించుకొని విజయవంతంగా రావాలని భగవంతుని కోరుతున్నానన్నారు.

# రండోయ్ రారండోయ్ శ్రీ శ్రీ శ్రీనీలకంఠుడి బ్రహ్మోత్సవం..

ప్రతి ఇంటింటా ఆడపడుచుల కళకళ

నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్సవానికి నాలుగు రాష్ట్రాల ప్రజలు కనుల పండగ సాగిపోతుంది

**ఎమ్మిగనూరు జనవరి 04(ప్రజా జ్యోతి):** పట్టణంలో వెలసిన శ్రీనిలకంఠేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల పాటు అంగరంగం వైభవంగా నిర్వహించనున్నారు. పుష్య మాసంలో నిర్వహిస్తారు. ప్రతి రోజు స్వామి వారికి కుంకుమార్చన, బిల్వార్చన, జలాభిషేకం, రుద్రాభిషేకం చేస్తారు. నిత్య పూజలు జరిపితే కోరికలు తీర్చుతారని భక్తుల నమ్మకం. ఈ నేల 03 తేదీ నుంచి ప్రారంభం పౌర్ణమి రాత్రి నుంచి స్వామికి పూజలు ్న 5న మహా రథోత్సవం జరుగున ఆడపడుచుల దీవెనలు.కర్ణాటక, ఆంధ్రుల ఇలవేల్పుగా శ్రీనీలకంఠేశ్వరుడు చేనేతపురిలో కొలువు తీరారు. జాతర సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడపడుచులను పిలుచుకొని వారికి చీర, పసుపు, కుంకుమలను ఇచ్చి సత్కరి స్తారు. వారి దీవెనలు తీసుకుంటారు. బ్రహ్మోత్సవాల్లో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొంటారు.

స్వామివారిని కనులారా చూడాల్సిందే–జాతరలో కొత్త వస్తువుల కొనుగోలుతో మొదలు పెడతారు. సేద్యం, పెళ్లిళ్ళు, కొత్త వస్తువుల తయారీ, మొదట స్వామికి వారికి సమర్పించిన తర్వాత అమ్మకాలు చేస్తారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల నుంచి వచ్చి హాజరవుతారు. నెలన్నర రోజుల పాటు అంగళ్లు, రైతులకు అవసర మైన సామగ్రి, తీపి పదార్థాలు, కడ్డీల మాసం, క్రీడలు నిర్వహిస్తారు.ఈ నేల నుండి


3-1-2026 ఎ పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం రాత్రి 12 గంటలకు

4-1-2026 ప్రభావళి మహోత్సవం

5-1-2026 5

6-1-2026 వ్యాహావళి మహోత్సవం

7-1-2026 తీర్థావళి వసంతోత్సవం



నీలకంఠేశ్వరుడి ఆలయం ఉన్న ప్రాంతం ఒకనాడు ఎనుములూరుగా ఉండేది. పూర్వం ఊరి సంతలో ఏనుము (గేదే) క్రయవిక్రయాలు పెద్ద ఎత్తున జరిగేవి. కర్నూలు, గద్వాల, వనపర్తి, కంప్లీ, తదితర ప్రాంతాల నుంచి ఈ ఊరి సంతకు తీసుకొచ్చి అమ్మేవారు. గేదెను కన్నడంతో యనుము అంటారు. ఆ పదం నుంచి ఎనమూలూరు అని ప్రచారంలోకి వచ్చిందని కొందరు అంటున్నారు.

గుడేకల్లు పంచాయతీకి ఒకనాడు ఎమ్మిగనూరు పట్టణం కుగ్రామంగా ఉండేది. మల్లారవీధిలో ప్రస్తుతం ఉన్న నీలకంఠేశ్వరస్వామి గుడిలోని శివలింగాన్ని కాశీ నుంచి తెప్పించి ప్రతిష్టించారని పూర్వీకులు చెబుతున్నారు. 1845 ముందు ఎమ్మిగనూరు గుడేకల్లు పంచాయతీలో ఉండేది. 1938లో ఎమ్మిగనూరు గ్రామ పంచాయతీ హోదా లభించింది.

కోలాటాలు.. గౌరవయ్యల నృత్యాలు


శ్రీనీలకంఠేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఈనెల 3న ప్రారంభమవుతాయి. పట్టణంలోని తేరుబజార్లో మహా రథో త్సవం నిర్వహిస్తారు. ఈనెల 5వ తేదీన సోమవారం ఉదయం స్వామికి వెండి ఆభరణాలతో అలంకరణ చేస్తారు. రుద్రాభిషేకం, కుంకుమార్చనలు చేస్తారు. నాలుగు గంటలకు గర్భగుడి నుంచి పార్వతీ పరమే శ్వర్ల విగ్రహాలను పల్లకిలో వీధుల్లో ఊరేగింపు చేశారు. కోలాటాలు, గురవయ్య నృత్య ప్రదర్శనల మధ్య స్వామికి పూజలు నిర్వహిస్తారు. గడిగ వంశస్థులు పూర్ణకుం భంతో స్వామికి ప్రసాదాన్ని ఊరేగింపుగా తీసుకొస్తారు. అనంతరం దేవాదాయ శాఖ, వంశపారంపర్య దర్మకర్త మాచాని నీలకంఠప్ప వంశస్థులు యజ్ఞ హోమాలు నిర్వ హిస్తారు. స్వామి అమ్మవార్లను రథంపై ఉంచి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆరు గంటలకు లక్షలాది మంది భక్తుల మధ్య రథోత్సవం నిర్వహిస్తారు.ప్రత్యేకత మరికొందరు ః హెమ్మేః అంటే కన్నఃదంలో ః గర్వంః అని గణపతులను ఓడించిన శ్రీకృష్ణదేవరాయులు వారి తరపున కొందరు వచ్చి యజ్ఞహోమాలు చేశారని చెబు తుంటారు. ఆ సమయంలో తనలో ఉన్న అహాన్ని తొలగించమంటూ నీలకంఠేశ్వరుడికి యాగం నిర్వహించడంతో అహాన్ని తొలగించిన ఊరు గనుక ఇది ః హెమ్మిగనూరుగాః ప్రసిద్ధి చెందిందని పూర్వికులు పెద్దలు అన్నారు..

# నరవాడ ప్రాథమిక కేంద్రాన్ని పరిశీలించిన కుడారి తిరుపాలు




**దుత్తలూరు జనవరి 4 ప్రజా జ్యోతి ప్రతినిధి డి ప్రసాద్ :** దుత్తలూరు మండలంలోని నరవాడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఓపిని పరిశీలించి 70 నుండి 80 వస్తుందని ఆసుపత్రి సిబ్బంది పనితీ రును కొనియాడాడు 24/7 అందుబాటులో సేవలు కొనసాగుతాయని సిబ్బంది తెలిపారు బయట ఉన్న వైద్యులతో విచారించగా మాకు డాక్టర్ అన్ని వేళలా అందుబాటులో ఉంటారు అని పేసెంట్స్ తెలిపారు దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాలు వారి పనితీరుపై చాలా ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సౌత్ జోన్ అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు మరియు సింగవరపు సురేంద్ర రెడ్డి మన్నేపల్లి మాధవరావు మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పామిడి జిఆజలో NTR వైద్యసేవ పథకం ద్వారా ఓవేరియన్ సిస్ట్ (అండాశయ తిత్తి) శస్త్రచికిత్స విజయవంతం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** అనంతపురం పట్టణంలోని మరువకమ్మ కాలనీకి చెందిన ఉన్నె సులేమా (25 సంవత్సరాలు, మహిళ) ట్యూబెక్టమీ శస్త్రచికిత్స కోసం పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వచ్చారు. వైద్య పరీక్షల సమయంలో ఆమెకు ఎడమ ఓవరీలో 7 ఐ 6 సెం.మీ పరిమాణంలో ఓవేరియన్ సిస్ట్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.. ఆర్థిక పరిస్థితి అనుకూల ంగా లేకపోవడంతో శస్త్రచికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న ఆమెకు, వైద్యసేవ పథకం ద్వారా పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉచితంగా వైద్య సేవలు అందించబడ్డాయి.జిఆజ్రాఖఎఅఎఅ లోని వైద్యుల బృందం ు డాక్టర్ కమలాధర్, జనరల్ సర్జన్ మరియు అనస్తీషియా నిపుణులు Dr. Y. S. Raghavendra Reddy గారు , హెడ్ నర్సు శివకుమారి గారి సమన్వయంతో ఓవేరియన్ సిస్ట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో మరియు అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా, సంతృప్తికరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ శస్త్రచికిత్స కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. శివ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ, వైద్యసేవ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాము. పామిడి జిఆజలో ఇలాంటి శస్త్రచికిత్సలు నిరం తర ంగా నిర్వహించబడుతున్నాయి" అని తెలిపారు.ఉచితంగా నాణ్యమైన చికిత్స అందిం చి నందుకు రోగి కుటుంబ సభ్యులు పామిడి జిఆజవైద్యుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.


## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి: దేశాయ్ మాధవరావు.



**నందవరం: జనవరి 04(ప్రజా జ్యోతి ):** విద్యార్థి, యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని , అదేవిధంగా క్రీడలు మానసిక ఆరోగ్యంతో పాటు ప్రశాంతతను ఇస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయ్ మాధవరావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సజీవపురం గ్రామంలో దేశాయ్ మాధవరావు సౌజన్యంతో విన్నర్స్ కు 25 వేల రూపాయలు ,రన్నర్స్ కు 15 వేల రూపాయలు దాతగా సహకారం అందించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు దేశాయ్ మాధవరావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు ఈరన్న గౌడ్, రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు నారాయణరెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు, సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అదేవిధంగా సమాజంలో ప్రశాంతంగా జీవనం సాగించాలని అని అన్నారు. ఎమ్మిగ నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి సహాయ సహకారాలతోటి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎప్పటికీ మేము, మా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామని, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహి ంచబోమన్నారు. అనంతరం క్రికెట్ పోటీలలో గెలుపొందిన ఎమ్మిగనూరు విన్నర్స్ టీం మైనార్టీ లెవెన్ కు, సజీవపురముకు చెందిన రన్నర్స్ ఐకాన్ టీం కు సీల్డ్ ల తో పాటు 25వేలు,15వేలు నగదు బహుమతులను దేశాయ్ మాధవరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బ్రహ్మానందరెడ్డి, గజేందర్ రెడ్డి, దేవల్ల లక్ష్మన్న , నది కైరవాడి వీరారెడ్డి, వెంకట్ రాముడు, శివారెడ్డి , రంగన్న, నాగేంద్రప్ప, గాలెప్ప, మునాఫ్, రాగన్న, లింగన్న , లక్ష్మకాంతరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాముడు, ముగితి మాజీ సర్పంచ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి ఆలయ సందర్శన ఓ అద్భుతం..

### సామాజిక సాధికారిత అఖిల భారత కన్వీనర్ శ్యాంజీ..







**వి.ఆర్.పురం,జనవరి4(ప్రజాజ్యోతి)**శ్రీరామగిరి,గుడి సందర్శన మహా అనుభూతిని ఇచ్చిందని సాధికారత అఖిల భారత కన్వీనర్ శ్యాంజీ అన్నారు.ఆదివారం శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావుతో కలిసి శ్రీరామగిరిపై కొలువైఉన్న శ్రీ సుందర సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి. శ్రీరామగిరి విశిష్టతను వివరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీరాముని దర్శనంతో అద్భుతమైన ఫీల్ కలిగిందని,అన్నారు.శ్రీరాముడు నడయాడిన ప్రాంతం కావడం,ఈగుడికి ప్రత్యేకమైన చరిత్ర కలిగి ఉండటంతో ఏదో కొత్త అనుభూతిని ఆస్వాదించానని చెప్పారు.మందిరంలో ఎంతో ప్రశాంతత,కొత్త ఆధ్యాత్మికంగా ప్రేరణ కలిగిందని అన్నారు.శ్రీరాముడు,సీతా,లక్ష్మణ,నడయాడిన,పుణ్య గోదావరి,శబరి,సంఘమం మని,ఎంతో పులకరుంచి పోయానని సూచించారు.ఈమారు మూల ప్రాంతంలో అద్భుతమైన పురాతన శ్రీసీతారాముల దేవాదాయ,పురాతన నిర్మాణం అద్భుతమైన ఆంతరంగిక అత్యాద్మీకాన్ని సంతరించుకుందని,అన్నారు.పై నుండి గోదావరిఃవ్యూ పాయింట్,చూచి తరించి పోయానని వివరించారు.శ్రీ సీతారాముల,ఆలయ విశిష్టతను ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు.ఇబ్బందులు,అడిగి తెలుసుకున్నారు.ఈ శ్రీసీతారాముల దర్శన కార్యక్రమంలో కూటమి నాయకులు,గ్రామపెద్దలు,ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

# కోతులుగుట్ట అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కంబాల శ్రీనివాసరావు హామీ

### గ్రామస్తుల విన్నపానికి తక్షణ స్పందన..హర్షం వ్యక్తం చేసిన భక్తులు

**కూనవరం,జనవరి 04 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం లోని చారిత్రాత్మకమైన కోతులుగుట్ట శ్రీ అభయా ంజనేయ స్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువస్తామని రామసేన అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ కంబాల శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఆదివారం జగ్గవరం క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎస్సీ,ఎస్టీ కులాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కోతులుగుట్ట గ్రామస్తులు శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి (అమ్మవారితో కూడిన) ఆలయ దుస్థితిని వివరించారు. ఎంతో ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్న ఈ ఆలయం ప్రస్తుతం సరైన సంరక్షణ లేక శిథిలావస్థకు చేరుకుందని వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఆలయ పునర్నిర్మాణం గ్రామ ప్రజల చిరకాల వాంఛ అని విన్నవించారు.గ్రామస్తుల విజ్ఞప్తిపై కంబాల శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు.ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని, తగిన చర్యలు చేపట్టి ఆలయాన్ని ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఆయన హామీపై కోతులుగుట్ట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ గ్రామ దైవానికి మళ్లీ పూర్వ వైభవం కలగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిరణ్ బాబు రెడ్డి,చర్ల లక్ష్మ,పాయం భూబమ్మ,ఎట్టి విజయకుమారి, కారం గౌరమ్మ, తాటి రామలక్ష్మ, నందన్ క్రాంతి మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రజా సమస్యలను, ఆధ్యా త్మిక అంశాలను సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి ముందుకు వచ్చిన శ్రీనివాసరావును పలువురు అభిన ందించారు.




## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**పెద్దకడబూరు జనవరి 4 ( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని పెద్దకడబూరు నుండి న.మురవణి గ్రామం వరకు 170 మీటర్ల జజ ఆరు కిలోమీటర్లు దీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకంతరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా రోడ్డు రవాణా బాగుండాలని కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు ప్రాధాన్యత కల్పిస్తుంది. త్వరలో ఆదోని పెద్దకడూరు రోడ్డు కూడా ప్రారంభం అవుతుందని, అలాగే ఎమ్మిగనూరు టు మాలపల్లి రోడ్డు పనులు కూడా ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిక మెంబర్ మల్లికార్జున, సింగల్ విండో అధ్యక్షులు మీసేవ ఆంజనేయ,ఓజూష్ట్ర స్కూల్ చైర్మన్ స్వామి రాజ్ కమ్మలదిన్నె నాగేంద్ర, జిల్లా ంఎ సెల్ అధికార ప్రతినిధి బొగ్గుల నరసన్న, డీలర్లు ఆశన్న ఆదాం ఇమ్మానియేల్ దేవ సహాయం,జైపాల్. ుచీూఖీ నాయకులు సుధాకర్ సందీప్ హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు


## గుడిబండలో ఉచిత వైద్య శిబిరం 65 మందికి వైద్య పరీక్షలు

### కీళ్ల నొప్పులకు నిపుణుల వైద్య సలహా ఉచితంగా మందుల పంపిణీ



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 4:** గుడిబండ :మండల కేంద్రంలో హిందూపురం బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. ఆది వారం ఉదయం ప్రారంభమైన ఈ శిబిరంలో మొత్తం 65 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ శిబిరంలో మోకాలు నొప్పి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, భుజం నొప్పి వంటి సమస్యలపై వైద్యులు పరిశీలన చేపట్టారు. బీపీ, షుగర్ వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు అవసరమైన రక్తపరీక్షలు కూడా నిర్వహించారు. ప్రతి రోగికి వారి ఆరోగ్య స్థితిని బట్టి అవసరమైన నాణ్యమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు, నర్సులు, సిబ్బంది సమర్థంగా సేవలందించారు. గ్రామస్థులు హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



**బద్వేల్ జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ అంధులకు అక్షర అజ్ఞానాన్ని కనుగొని లూయిస్ బ్రెయిలీ గారు స్ఫూర్తితో ఎంతోమంది అంధులు వారు అభివృద్ధి చెందడమే కాకుండా దేశానికి ఒక మంచి వ్యక్తులుగా గొప్ప శాస్త్ర వేత్తలుగా దేశానికి. సేవ చేస్తూ చరిత్ర సృష్టిస్తున్నారన్నారు. కళ్ళు లేని వారు ఎందులకు తీసిపోని విధంగా దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వల్లంకొండు సూర్య యూత్ స్టైల్ అధినేత అంధులకు నిత్యవసర వస్తువులు మూడు టిక్కిల బియ్యం, బట్టలు , కూరగాయలు, ఉచితంగా ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మా తరం నుండి వచ్చిన సాంప్రదాయంగా వస్తుందని చెప్పారు. దివ్యాంగులకు సేవ చేయటం దేవునికి సేవ చేసినట్టుగానే భావిస్తున్నట్టుగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మణికల సుధాకర్ గారు హాజరై దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే అట్లూరు మండల గ్రామీణ ప్రాంతనికి సంబంధించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యుల అంధులకు వారి యొక్క కుటుంబాలు స్థితిగతులను గమనించి అందుల తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్న తరుణంలో మానవత్వంతో 2000 /- రూపాయలు ఉచితంగా విరాళంగా ఇచ్చారు. ఈ యొక్క సందర్భాల్లో మల్లికార్జున్ రెడ్డి కేకును ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివరాజు ఎన్నారై టీ బిస్కెట్ స్పాన్సర్ చేశారు, టేబుల్ సప్లయర్ సేమియానాలు హుస్సేన్ గారు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రఫీ, టౌన్ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, జె వెంకటసుబ్బయ్య రాయల్, హరి రాయల్ వీఆర్‌పిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ హుస్సేన్, గురయ్యా, శ్రీరాములు, ఖాదర్బాషా, ప్రసన్నకుమార్, గడ్డం దేవా ఓవయ్య, కేశవులు, సురేష్ మరియు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు వైసిపి కుట్ర..

### నన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు అధికారపక్షంలోనే , ప్రతిపక్షంగా తయారైన నేతలు..

### అందులో భాగమే వెంగమాంబ వీడియో.. దీని వెనక నాటకదారులను, సూత్రధారులను, తేలుస్తా..

### అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా, చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకుంటా..

### ఆడపడుచులంటే అపూర్వ గౌరవం.. నన్ను చులకన చేసేందుకే కుట్ర..

### విలేకరుల సమావేశంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..

**నెల్లూరు జనవరి 04(ప్రజా జ్యోతి న్యూస్):** శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా వైసిపి కుట్ర చేస్తుందని ఆ కుట్రను ప్రభుత్వం తిప్పి కొట్టి, విఘాతం కల్పిం చిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించి, అందులో చలి కాసుకోవాలని వైసిపి నాయకులు యూట్యూబ్ ఛానల్స్ ను మరియు, రౌడీ మూకలను ఉసిగొల్పుతోందని, అందుకు ఈ మధ్య జరిగిన సంఘటనలే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా ఉదయగిరి కి ఒక ఘన చరిత్ర ఉందని అలాంటి చరిత్ర కలిగిన ఉదయగిరి ఎమ్మెల్యే కావడం నా అదృష్టమని తెలిపారు. ఎంతో మంది రైతాంగం తో కూడుకొని కలిసిమెలిసి ఐకమత్యంగా, ప్రశాంత ంగా ఉండే ఉదయగిరిలో కల్లోలం సృష్టించి చలి కాచు కోవాలని, అక్కడ పాలన చేస్తున్న నన్ను అప్రతిష్ట పాలు చేయా లని, అధికారపక్షంలోనే కొంతమంది నాయకులు పతిపక్షంగా తయారై నాపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటన్నిటిని ఎదుర్కొంటున్న నన్ను చూసి ఓర్వలేక ఆడపడుచులను అడ్డం పెట్టుకొని నిందలు వేయాలని చూస్తున్నారన్నారు. నేనేంటో నా కుటుంబానికి నియోజకవర్గ ప్రజలకు తెలుసునని ఆకాశంపై ఉమ్ము వేస్తే తిరిగి పైన పడుతుందని తెలుసుకోవాలన్నారు. నాపైన నిరాధారమైన ఆరోపణలు చేసిన వెంగమాంబ, సెప్టెంబర్ నెలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామానికి వెళ్లిన క్రమంలో, అక్కడ పలకరించి, పరిచయమైందన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై మరియు నాపై హర్షనీయంగా మాట్లాడిందన్నారు. ఆమె ఆహాభావాలను గమనించిన నేను అభినందించానన్నారు. ఈ క్రమంలో పార్టీకి ప్రజలకు సేవ చేయాలని ఉందని తెలపడంతో, ఆమె సేవలను అంగనవాడి పిల్లలకు అందించాలని తెలిపాను అన్నారు. మూడు రోజులు పాటు తిరిగి అంగనవాడి డేటా కార్యాలయంలో ఇచ్చిందన్నారు. విజయవాడలో ఆమెను ఉపయోగించి కుట్రకు ప్రయత్నం చేసినట్లు నా దృష్టికి వచ్చిందన్నారు. మంచి



చేయాలనుకోవడం కూడా, తప్పైందని, ఇలా జరుగుతుంది అనుకోలేదన్నారు. ఆడపడుచు విషయం కాబట్టి, అక్కడితో వదిలి వేశానని తెలిపారు. ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని, దీని వెనుక ఎవరు ఉండేది, తెలుస్తానని, నా దగ్గర కూడా ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. మీడియా ప్రతినిధులు కూడా జరిగిన విషయాన్ని క్షణ్ణంగా తెలుసుకుని ప్రచారం చేయాలన్నారు. అడ్డ దిడ్డంగా, ఇష్టం వచ్చినట్లు రాతలు రాస్తే చూస్తూ ఊరుకోబోను అని, అటువంటి వారిపై చట్టపరంగా వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ పొన్నబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు, చేజర్ల మల్లికార్జున, మద్దసాని వెంకటేశ్వర్లు, సోమశిల ప్రాజెక్టు ఉపాధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మండల కన్వీనర్లు, సిహెచ్ బయన్న, చంద్ర మధుసూదన్ రావు, తిరుమలరెడ్డి, చంద్రబాబు నాయుడు రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, వెంగప నాయుడు, మహిళా నేతలు తదితరులు ఉన్నారు.

# వెంగమాంబ ఆరోపణలో నిజం లేదు

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వచ్చినటువంటి ఆరోపణలు నిజం లేదు

### తీవ్రంగా ఖండించిన టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష

**ఉదయగిరి జనవరి 4(ప్రజా జ్యోతి న్యూస్) :** కొండాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు నియోజకవర్గ టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఆయన నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మహిళలతో అధికారులతో అందరితో మమేకమై అందరిని ఎంతో గౌరవంగా ముఖ్యంగా మహిళలు విషయంలో ప్రజలు మహిళా నేతలు మహిళా అధికారులు ఎవరు కలిసిన ఆయన ఎంతో గౌరవంగా మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి ఒక్క ఆడబిడ్డను అమ్మ తల్లి అని సంబోధిస్తూ ఎంతో గౌరవంగా వారి సమస్యలను తెలుసుకొని మొదటి ప్రాధాన్యత గానే పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ ప్రాంతంలో చదువుకొని విదేశాలకు వెళ్లి స్థిరపడి సొంత ప్రాంత ప్రజలు అనేక కుటుంబాలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం సొంత ప్రాంతంలో ప్రజలకు సేవ చేసి వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచి మంచి



జీవితాన్ని ఈ ప్రాంత ప్రజలకు కుటుంబాలకు అందించాలని లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి, ఎన్నో ఆర్గనైజేషన్లో వివిధ హోదాల్లో పని చేసినటువంటి గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు మహిళలను కించపరుస్తారు అని వెంగమాంబ చెప్పడం అబద్ధమని ఇది నియోజకవర్గ ప్రజలు ఎవరు నమ్మరని గుర్తు చేశారు. కొంతమంది వెంగమాంబ ను అడ్డం పెట్టుకొని గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు ప్రతిష్టను దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు ఒక ఇంటి ఆడబిడ్డ పై ప్రజలలో సమాజంలో నిలబెట్టకూడదు అనే ఉద్దేశంతోనే అనేక ఆరోపణలు వచ్చిన ప్పటికీ ఇప్పటివరకు మహిళల గౌరవాన్ని కించపరచకూడదు అనే ఉద్దేశంతోనే ఓపికతో ఉన్నారని ఆ విషయం విలేకరుల సమావేశం ద్వారా గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు తెలియజేయడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా వెంగమాంబ చెప్పుడు మాటలు వినకుండా వాస్తవం గ్రహించి నిన్ను అడ్డం పెట్టుకొని చేయాలనుకు ంటున్నా కుట్రను గుర్తించి వాస్తవం గ్రహించి వారి వలన బలి పశువు కావద్దని కోరారు. అంతేకాకుండా సమాజంలో మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మహిళలకు గౌరవం కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త నుంచి నాయకులు మహిళా నేతలకు ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అధినాయకత్వం శిక్షణా తరగతులు ఇప్పించి ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి ప్రజలకు ఎటువంటి విలువలు ఇవ్వాలి అని నేర్పించే క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అటువంటి క్రమశిక్షణ గల మా గౌరవ శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారు అమెరికాలో ఎంతో గొప్ప జీవితాన్ని వదులుకొని నియోజకవర్గంలో ప్రజల కష్టపడుతున్న కష్టాలను గుర్తించి ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు గ్రామ గ్రామాన తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఉదయగిరి రూప రేఖలు మార్చాలని దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. గౌరవ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు పై వస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చిర్రి.

జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యా వికాస్ విద్యా సంస్థలు మరియు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు. తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కళలను భావి తరాలకు చేరవేయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం మడుగు రవికుమార్. జనవరి.. 3( ప్రజాజ్యోతి /జంగారెడ్డిగూడెం)జంగారెడ్డిగూడెం పట్టణంలో విద్యా వికాస్ విద్యా సంస్థలు మరియు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన మహిళలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కళలను భావి తరాలకు చేరవేయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్ర మాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహిం చడం అభినందనీయమని తెలిపారు.



విద్యతో పాటు సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్న విద్యా సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు,చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్,ఆకుల అరుణ, పెండ్యాల రమాదేవి, సూర్య విద్యా సంస్థల చైర్మన్ కే. రమాదేవి,విద్యా వికాస్ విద్యా సంస్థల యాజమాన్యం,ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా యాజమాన్యం, రిపోర్టర్లు,పోటీదారులు, మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న భారత లక్ష్మ దేవి.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జనవరి 4.** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం యండగండి లో మోడల్ స్కూల్ నందు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వి భారత లక్ష్మదేవి ప్రతిష్టాత్మక సావిత్రి బాయి పూలే సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. గురు చైతన్య టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఎంతో ఉత్సాహబరితం గా జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి సభలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి ఎంపికయి నవారికి సావిత్రి బాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డులను అందచేయగా బిసి వెల్ఫేర్ యూనియన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ యాదవ్ చేతుల మీదుగా భారత లక్ష్మ దేవి ఈ అవార్డును అందుకున్నారు. గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి రామాంజనేయులు విద్యారంగంలో భారతి లక్ష్మ దేవి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని అన్నారు. 2017లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న భారత లక్ష్మదేవి సౌత్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు అందుకోవటం పట్ల ఎమ్ ఇ ఓ లు బి జ్యోతి, బి వినాయకుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మ, ఉపాధ్యాయులు క్రాంతి రేఖ సత్తిబాబు తదితరులు భారత లక్ష్మ దేవిని అభినందించారు.

## అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలి

- వి.బి.జి.ఆర్. ఏ.ఏం.జి పథకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి
- 29 పంచాయతీలలో గ్రామసభలను విజయవంతం చేయాలి
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**నేడు 5 వ తేదీ సోమవారం నాడు ఆమదాలవలస ఎమ్మె ల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ టెలికాన్ఫరెన్స్ ద్వారా జారీ చేసిన ఆదే శాల మేరకు పొందూరు మండలంలో గల 29 పంచాయతీలలో గ్రామసభలను నిర్వహిం చాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ,ప్రజాప్రతినిధులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.ఉపాధి అవకాశాలు , జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా అమలు చేసిన ఈ పథకం ను ప్రజలు సమగ్రవంతంగా వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మండలంలో 29 పంచాయతీలలో గ్రామసభలను విజయవంతం చేయడంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు . ప్రతీ గ్రామంలో ప్రజల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జీవన ఉపాధి భద్రతను పెంచడం , 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచడం నీటి సంరక్షణ , వ్యవసాయ పద్ధతుల మెరుగుదల ద్వారా ఉత్పాదక ఆస్తులను సృష్టించడం తదితర అంశాల గురించి ప్రజలకు వివరించాలన్నారు.


## రేఖ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు జనవరి 04(ప్రజా జ్యోతి):** పట్టణంలోని పెద పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేఖ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్పిటల్ ప్రాంగణాన్ని సందర్శించి, అవుట్ పేషెంట్ విభాగం, కన్సల్టేషన్ రూములు, ఆపరేషన్ థియేటర్ (లు) తదితర సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా హాస్పిటల్ నిర్వహణ ఉండాలని సూచించారు.అనంతరం హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది మరియు యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజారోగ్య సేవల్లో ఈ సంస్థ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## బెస్తరపల్లి సవారమ్మ దేవి ఉత్సవానికి తిప్పనపల్లి పంచాయతీ వైసీపీ సర్పంచులను ఆహ్వానించిన జీకే.కృష్ణమూర్తి.

వైసీపీ నాయకులు,కార్యకర్తలను వారి వారి స్వగృహాలలో కలిసి ఆహ్వానించిన కృష్ణమూర్తి.



**కళ్యాణదుర్గం : జనవరి 4,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో వచ్చే నెల ఏడవ తేదిన జరిగే గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సవారమ్మ దేవి జాతర మహోత్సవానికి నేడు శెట్టూరు మండలం తిప్పనపల్లి పంచాయతీ సర్పంచులు గంగన్న, మల్లికార్జున,ఆనంద్ లను మరియు వైసీపీ నాయకులను,కార్యకర్తలను వారి వారి స్వగృహాలకు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి ఆయన స్వయంగా స్వగృహానికి వెళ్లి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జడ్పీటీసీ మంజునాథ్,కుందుర్పి మండలం సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,బ్రహ్మసముద్రం సీనియర్ నాయకులు నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు,శెట్టూరు మాజీ సర్పంచ్ వీర భద్రప్ప,వైసీపీ నాయకులు మలయానూరు సర్పంచ్ ఓబన్న,నిజవల్లి సర్పంచ్ ప్రభాకర్,బసాపురం సర్పంచ్ శివారెడ్డి,మాజీ కురుబ సంఘం అధ్యక్షలు గోపాల్,పె దరాజప్ప,బడన్న,శెట్టూరు మాజీ కన్వీనర్ శివన్న,కొత్తూరు వీరేష్ యాదవ్,దొడగట్ట సూరి యాదవ్ వైసీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ - జి రామ్ జి నిధులు 31 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తానే గతంలో తాళ్లమాపురం ప్రజలకు ఇంటి స్థలాలు అందించానని, రోడ్డు నిర్మాణం చేపట్టానని, ప్రస్తుతం కూడా తానే రోడ్లు వేస్తున్నానని, గతంలో ఏ ఎమ్మెల్యే పట్టించు కోలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులతోగ్రామ పంచాయతీఅభివృద్ధి ఎలా ఉండాలో చూపించిన టోకూరు సర్పంచ్ మోసియా.



**అనంతగిరి మండలం. జనవరి 4. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** నిత్యం ప్రజా అవసరాలు సమస్యలు. ప్రజా పోరాటాలు. గిరిజన ప్రజల అభివృద్ధి కోసం తపించే ఏకైక నాయకుడు మన టొకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మోసియా అనేచెప్పాలి. ఇది పంచాయతీ ప్రజల అభిప్రాయాలు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.మండలంలో 24. గ్రామపంచాయతీలు ఉన్నాయి.23.గ్రామ పంచాయతీల పరిస్థితి ఒకలా ఉంటే 24.వ గ్రామపంచాయతీ టొకూరు పరిస్థితి మరోలా ఉంది అదే అభివృద్ధి పరిస్థితి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఎంత చక్కగా వినియోగించి అభివృద్ధి బాటలో టోకూరు గ్రామపంచాయతీని సర్పంచ్ మోషియా ముందుకు ఎలాతీసుకెళ్లారో చూస్తే ఆశ్చర్యకరంగా ఉందని స్థానిక గ్రామపంచాయతీ ప్రజలు వారి అభిప్రాయాలు ప్రజా జ్యోతి దినపత్రిక ముందుకు వచ్చి వెల్లడించారు. సర్పంచ్ మోష్య వ్యక్తిగత ప్రయోజనాల కన్నా ప్రజాభివృద్ధికే ఎక్కువ సమయం కేటాయించి సుమారు రెండు కోట్ల ప్రభుత్వ నిధులతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామానికి ఉన్న అవసరాలను తీర్చారని ఇటువంటి నాయకుడు మా టోకూరు గ్రామపంచాయతీకి దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తిరిగి సర్పంచ్ గా ఎన్నుకుంటామని ఇందులో ఎటువంటి సందేశం లేదని అభివృద్ధి పనులు చేసి చూపించి అభివృద్ధి పనుల యొక్క వివరాలు ప్రజలకు అందించిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క సర్పంచ్ మోష్యగా చెప్పవచ్చునని.ఎంతోమంది సర్పంచులు పాలన చేపట్టారు గాని అభివృద్ధి పాలన చేపట్టింది టోకూరు సర్పంచ్ నని వారు కొనియాడారు. రెండోసారి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధిలో పరుగులు పెడుతుందని సర్పంచ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే తిరిగిమోసియానుసర్పంచ్ గా చేస్తాయనిస్పష్టంచేశారు.

## కూటమి ప్రభుత్వమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలి - భాస్కర్



**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి ,చెన్నయ్య మహిళా జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి వర్గం, కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, మంజూరు చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రుణాలు మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. గత ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమాత్రం మంజూరు చేయలేదు, కనీసం కూటమి ప్రభుత్వమైన పేద బడుగు బలహీన అనగారిన వర్గాలకు చేయూతని ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కలిసి ఓట్లు వేస్తేనే ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అణగారిన వర్గాలకు తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ మైనార్టీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని కోరుతున్నామని, గత ఏడు సంవత్సరాలుగా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ నిధులు మంజూరు కాలేదు, ఏ ప్రభుత్వమైనా అణగారిన,వర్గాలను అనగద్రొక్కుతూ వస్తున్నారు తప్ప! దళిత ప్రజలకు ఏ రకంగా ప్రయోజనం లేదు. కనీసం కూటమి ప్రభుత్వమైనా రుణాలు మంజూరు చేసి దళితుల పక్షపాతి అనిపించుకోవాలని కోరుతున్నాము, కడప జిల్లా ఉపాధ ్యక్షులు, బేరీ అహరోన్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు, జేష్ఠది మధు బాబు, ప్రొద్దుటూరు పట్టణ యూత్ ప్రెసిడెంట్, జాస్వర్, ప్రొద్దుటూరు గౌరవ అధ్యక్షులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలుగా ఎన్.డి విజయ్ జ్యోతి



**బద్వేల్ జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రెండవ సారి కడప జిల్లా అధ్యక్షురా లుగా ఎన్. డి. విజయ్ జ్యోతిని నియమించారు. శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. కాంగ్రెస్ పార్టీ కడప జిల్లాలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తూ చురుకుగా ఉంటూ, తనదైన ముద్ర వేసుకున్న ఎన్ డి. విజయ జ్యోతిని నియమించడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను పూర్తిగా నెరవేరుస్తానని చెప్పారు. పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల పక్షన నిలబడి పోరాడతానని చెప్పారు. జిల్లా అధ్యక్ష పదవి రావడం మరోసారి బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.

# విద్యుత్ చార్జీల తగ్గింపుపై ఎమ్మెల్యే కాకర్ల హర్షం....!




**నెల్లూరు డిసెంబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 - 19 మధ్య కాలానికి సంబంధించి 4,498 కోట్ల ట్రూ అప్ చార్జీలను వసూలు చేయాలంటూ, ఏపీ ఆర్ సి ఇటీవల కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. అయితే ఆచార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే తెలిపారు. ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ చార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గించారని చెప్పారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, ఐదేళ్ల అరాచక పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు గాడిలో పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్ కు 3.5 రూపాయలు వసూలు చేస్తే, తమ ప్రభుత్వం దాన్ని 1.5 రూపాయలకు తగ్గించిందని చెప్పారు. అలాగే జగన్ పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం 4.70 రూపాయలకి కొనుగోలు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో సోలార్ పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, సోలార్ పవర్ ను ప్రోత్సహించేందుకు రాయితీలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చెప్పారు.

# రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం -జిల్లా కలెక్టర్



**బాపట్ల జనవరి 04 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు ప్రతి మండలం, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి నోద్ కుమార్ వాసుదేవ తెలిపారు.రైతులు తమ భూములకు సంబంధించిన దరఖాస్తులు, వివాదాలు, సవరణలు వంటి సమస్యలపై సంబంధిత తహసిల్దార్ కార్యాలయాలు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి పరి ష్కారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ రెవెన్యూ క్లినిక్‌లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.తహసిల్దార్ కార్యాలయాల్లో అందించే రెవెన్యూ సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు రుసుము రూ.40 నుంచి రూ.100 వరకు మాత్రమే చెల్లించి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. అలాగే రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల్లోను ఇదే రీతిలో తక్కువ రుసుముతో సేవలు పొందవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌లలో కూడా ఇదే విధంగా తక్కువ రుసుముతో సేవలు అందిస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం రైతుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# తరగని అభిమానం జేజేలు పలుకుతున్న ఆత్మీయ జనం


### సత్య సాయినాథ్ శర్మకు అభిమానుల శుభాకాంక్షల వెల్లువ



**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం నియోజకవర్గ ప్రజానాయకుడు తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ఆయన ఆత్మీయజనం తీవ్రస్థాయిలో పోటీపడ్డారు. సాయినాథ్ పై ఏమాత్రం తరగని అభిమానంతో ఆయన వెంటే మేము అంటూ జేజేలు పలుకుతుందడం మరో ప్రత్యేకమైన విశేషం! రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ధైర్యంగా తనను నమ్ముకున్న వారికి తన వర్గానికి వైసీపీ శ్రేణులకు భరోసా ఇచ్చి ముందుకు నడిపిస్తున్న సాయినాథ్ శర్మ వెంట జన సందోహం బారులు తీరుతోంది. ఇందుకు నిదర్శనమే నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభమై నాలుగు రోజులు గడిచిన తర్వాత కూడా సాయినాథ శర్మ కు అభిమానులు శుభాకాంక్షలు చెప్పడానికి పోటీ పడుతున్నారంటే ఆయన పై ప్రజలకు ఉన్న నమ్మకం అభిమానానికి ఆత్మీయత కు ఆయన వద్దకు వస్తున్న జన సందోహం నిదర్శనంగా నిలుస్తోంది.నూతన సంవత్సర వేడుకలకు సాయినాథ్ శర్మ గత మూడు రోజులుగా దూరంగా ఉండి ఆదివారం నాడు ఉదయం కమలాపురానికి చేరుకోవడంతో విషయాన్ని తెలుసుకున్న ఆయన అభిమానులు ఆత్మీయులు వైసీపీ శ్రేణులు తండోపతండాలుగా సాయినాథ శర్మ ఇంటికి శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసి సాయినాథ శర్మను పుష్ప మాలలతో ముంచెత్తారు.శాలువలు కప్పి కేకులు కొస్తూ స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ అన్ని రకాల శుభాలు చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ తన వద్దకు విచ్చేసిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వంలో అటకెక్కిన అభివృద్ధి

### - ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అటకెక్కించిందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షమం, అభివృద్ధి చేస్తూ, పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇస్తోందని, కేవలం మేనిఫెస్టోలో తెలిపిన హామీలే కాక తెలపని హామీలు కూడా పూర్తి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా కమిషన్ల కోసం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి, 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై అధిక భారం వేసిందని, కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ ను 4 రూపాయల 70 పైసలకి కొనుగోలు చేసి, విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడంతో పాటు, ట్రూ డౌన్ ఛార్జీలతో ప్రజలకు ప్రయోజనకరం కలిగించిందని వివరించారు. దీనికి తోడు సోలార్ విద్యుత్ కు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయలేదని, 17 మెడికల్ కాలేజ్ లు మంజూరు చేయించామని గొప్పగా చెప్పుకుంటూ 5 మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన వాటిని కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో పూర్తి చేస్తోందని వివరించారు. పట్టణంలో కూడా అన్ని రకాల అభివృద్ధి, రోడ్డు విస్తరణ పనులు చేస్తోందని తెలిపారు. అనంతరం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ మండలంలోని చౌడూరు లో ప్రభుత్వ భూమి ఏపిఐఐసి కి కేటాయించారే కానీ రైతుల భూమి ఎక్కడ లాక్కోలేదని వివరించారు. వైసిపి పాలనలో ఎక్కడా పారిశ్రామికీకరణ జరగలేదని విమర్శించారు. ఫించన్ల పై మాట్లాడిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వారి ప్రభుత్వం వెయ్యి రూపాయల పింఛన్ 5 సంవత్సరాలు పెంచిందని, కూటమి ప్రభుత్వం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి అందించిందని, నూతన ఫించన్లు త్వరలో మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా వున్నారన్నారు. ప్రజలు మరో 10-15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తే పూర్తి అభివృద్ధి జరుగుతుందని వివరించారు.

# గండికోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జనవరి 11, 12, 13 తేదీల్లో వైభవంగా గండికోట ఉత్సవాల నిర్వహణ



**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే గండికోట గండికోట ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా ప్రత్యేక కార్య చరణ ప్రణాళికలు రూపొందించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం గండికోట ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా అధికారులతో, ఈవెంట్ నిర్వహక ప్రతినిధులు, జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించగా.. జిల్లా కలెక్టర్ వాటిపై పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని రకాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనవరి 11, 12, 13 తేదీల్లో జరగనున్న గండికోట పర్యాటక ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా, దేశం నలు దిక్కులా చాటేలా.. ఉత్సవాల నిర్వహణ ను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారుల ందరూ సమన్వయం తో పని చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు హైదరాబాద్, బెంగుళూరు లకు చెందిన ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ స్టుడెంట్స్, విసిలను ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం అలాగే ఫోటోగ్రఫీ,వీడియోగ్రఫీ, చిత్ర కళలపై పర్ఫార్మెన్స్, పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు.. ఉదయం 5.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు వివిధ అంశాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. మొదటి రోజు రాయలసీమ ప్రాంత చారిత్రక, స్థానికత సాంస్కృతిక వైభ వాన్ని తల పించేలా వేదికపై కథలు చెప్పడం,నృత్య రూపకా లను ప్రదర్శించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక నిర్ణీత ప్రదేశంలో అడ్వెంచర్ స్పోర్ట్ తోపాటు సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెండవ రోజు రాయలసీమ వంట రుచుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఏవైనా పాల్గొనే అవకాశాన్ని కల్పించడంజరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలకు సంబం ధించి గండికోట భౌగోళిక అంశాలు, ప్రకృతి అందాలు, గండికోట చారిత్రక వైభవాన్ని ఉట్టి పడేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వాయిస్ ఓవర్, కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంద న్నారు. అంతే కాకుండా ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా.. ప్రఖ్యాత మ్యూజిషన్ లను కూడా ఆహ్వానించి లైవ్ షోను కూడా ప్రదర్శించే అవకాశం కల్పించడం జరుగుతుందన్నా రు. అలాగే ప్రత్యేకంగా గండికోట ఉత్సవాలకు సంబంధించి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక వైభవాన్ని తెలిపే కల్చర్ వాక్ కార యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సౌకర్యాలను సంతృప్తి స్థాయిలో తాత్కాలిక వసతి గృహాలు, అన్ని రకాల రు చులతో కూడిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. పర్యాటకులకు సంతృప్తి కరమైన అనుభూతిని అందించేలా కార్యక్రమాలను తీర్చిదిద్దాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ముందస్తు మీడియా ప్రచారం, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ° డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవో సా యిశ్రీ, డ్వామా,డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆది శేషా రెడ్డి, రాజ్య లక్ష్మి, కిరణ్ కుమార్, డీపీపీ రాజ్యలక్ష్మి, రిమ్స్ సూపరిం టెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం,డీఈ పెం చలయ్య, ఎపిఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, ఇంటాక్ ప్రతినిధి చిన్నపరెడ్డి, విజ్ క్రాఫ్ట్ ఈవెంట్ మేనేజ్మెంట్ డిజిఎం నంద కుమార్, మేనేజర్ ఉర్వీ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



### అర్బన్ సిఐ లింగప్ప

**బద్వేల్ జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్):** వాహనదారులు ప్రతి ఒక్క రూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అర్బన్ సీఐ లింగప్ప అన్నారు. ఆదివారం నాడు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ లింగప్ప మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన పత్రాలు సరిచూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. మద్యం సేవించి గాని మొబైల్ మాట్లాడుతూ గాని వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఆపి ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించద్దన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

# పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా కమలాపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు ప్రజలందరికీ తెలుసునని, విద్యుత్ చార్జీలు గత ప్రభుత్వంలో 13 సార్లు పెంచి ప్రజలకు ఇబ్బందులు పెట్టి వైసిపి నాయకులు పెద్దలు జేబులోకి కమిషన్ రూపంలో సొమ్ము చేసుకున్న మాట వాస్తవం కాదా అన్నారు.కమలాపురం నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం అని, త్వరలో ఆర్ఓబి పనులు కూడా ప్రారంభమవుతాయని, కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ముందు మీ వెనుక చూసుకోవాలని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి విమర్శించారు. మీరు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారికి అన్ని తెలుసు అని ఎమ్మెల్యే అన్నారు.

# నత్తనడకన సాగుతున్న ఒడిశా, ఏపీ సరిహద్దులోని వాటర్ వంతెన పనులు

### ఇంకా మూడు పిల్లర్లు పూర్తి కావాల్సి ఉంది

### ఐదేళ్లుగా ఎదురుచూపులు



**మోతుగూడెం,జనవరి 04 (ప్రజాజ్యోతి):** ఒడిశా,ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని ప్రాంతంలో ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న వాటర్ (వంతెన) పనులు తీవ్ర జాప్యానికి గురవుతున్నాయి. వంతెన నిర్మాణానికి ఇంకా మూడు పిల్లర్లు పూర్తి కావాల్సి ఉండగా, గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి.మధ్యలో పలుమార్లు పనులు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల ఆరు నెలల విరామం తర్వాత మళ్లీ వంతెన పనులు ప్రారంభమైనప్పటికీ,ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వాటర్ నిర్మాణం పూర్తయితే ఒరిస్సాఉఏపీ సరిహద్దు ప్రాంత గ్రామాలకు రాకపోకలు సులభమవడంతో పాటు, వ్యాపార, వైద్య, విద్యా అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు.కానీ పనుల్లో జరుగుతున్న ఆలస్యం వల్ల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి,పెండింగ్‌లో ఉన్న మూడు పిల్లర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా లూయి బ్రెయిలీ 217 వ జయంత్యోత్సవం

### దివ్యాంగులకు హాస్టల్ వార్డన్ వెంకటరెడ్డి నిత్యవసర సరుకుల వితరణ

### అంధుల ఆపద్బాంధవుడు బ్రెయిలీ దివ్యాంగుల స్ఫూర్తిప్రదాత

### సహాయ సాంఘిక సంక్షమాధికారి రామాంజనేయులు

**జనవరి 4 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు, అటువంటి ప్రధానమైన కళ్ళు లేకపోయినప్పటికీ అంతులేని ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు సృష్టించిన లూయిస్ బ్రెయిల్, హెలెన్ కెల్లర్ , అంధకవిశూరదాసు, అంధ గణితబ్రహ్మ లక్కోజు సంజీవరాయశర్మ, ఆంగ్లకవి జాన్ మిల్టన్ లాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా, సమాజానికి ఎటువంటి ఉపయోగంలేని వ్యక్తులతో పోల్చితే, అవయవాలు లేకపోయినా, అద్భుతాలు సృష్టిస్తున్న విభిన్నప్రతిభావంతులే అందరికీ స్ఫూర్తిప్రదాతలని, తాను దివ్యాంగుడైనప్పటికీ తోటి వికలాంగులకు చేయూతనిస్తున్న హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి ఉద్యోగులందరికీ ఆదర్శమని, ఆయనసేవాస్ఫూర్తి ప్రశంసనీయమని పులివెందుల సాంఘిక సంక్షమ సహాయ అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. అంధుల లిపి ప్రదాత లూయి బ్రెయిలీ 217వ జయంత్యోత్సవాలను పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామాంజనేయులు, నక్కలపల్లి కొండారెడ్డి మిత్రబృందంతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళు లర్పించారు. అనంతరం బ్రెయిలీ జన్మదినోత్సవ కేక్ కట్ చేసి, దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా దొమ్మర నంద్యాల హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం కు చెందిన బానియన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ రాజేశ్వరిని ప్రముఖులు దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ప్రముఖ సంఘసేవకులు రాజేశ్వరి, నక్కలపల్లి కొండారెడ్డి, వారి మిత్రబృందం బలపనూరు రాజేశ్వర రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుజాత థియేటర్ ప్రొప్రైటర్ విజయమోహన్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్లలో అట్టహాసంగా హ్యాపీ సండే కార్యక్రమం



**బాపట్ల జనవరి 4 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్టర్,వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలతో, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ సూచనలతో, మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం 27వ వార్డు పరిధిలోని ఎల్ఐసీ ఆఫీస్ రోడ్, మార్కెట్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం హ్యాపీ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలకు వినోదంతో పాటు మానసిక ఉల్లాసం కల్పించడం, భారతీయ సంస్కృతిఉసాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వఅబశ్రీశ్రీహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకోగా, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆలపించిన సినీ, భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మానవత స్వచ్ఛంద సంస్థ వారు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రదర్శించిన నాటిక విశేషంగా అలరించింది. స్థానిక ప్రజలు, వ్యాపారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, ప్రజలకు ఒత్తిడినుంచి ఉపశమనం కలిగిస్తాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో పట్టణంలోని వివిధ వార్డుల్లో కూడా 'హ్యాపీ సండే' కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జునరావు, జిల్లా సైన్స్ అధికారి సాధిక్, శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణతో పాటు పురపాలక, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాల పరిరక్షణ పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జనవరి 4.** ఇటీవల ఓకే వారంలో దేవాల యాల విషయంలో జరిగిన సంఘటనలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస ్తున్నదని దేవాలయాల పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం తగదని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాధ ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చే విజయవాడ కనకదుర్గమ్మ గుడికి విద్యుత్ బిల్లు బకాయి 3 కోట్ల 8 లక్షలు ఉందని విద్యుత్ సరఫరా నిలిపేసే వరకు ఈ కూటమి ప్రభుత్వం ఏమీ చేస్తున్నదని అయన అన్నారు. సింహాచలం దేవస్థానం లోని ప్రసాదంలో నత్త, తిరుమల తిరుపతి లో గల శ్రీ గోవిందరాజస్వామి గోపురం పై తాగుబోతు బీభత్సం. ఇలా ఆలయాల్లో జరుగుతున్న అపచారాలు, భక్తులు పవిత్రంగా భావించే ప్రమాదాల్లో కీటకాల అవశేషాలు., దేవాలయాలు పరిరక్షంచే విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే హిందూ దేవాలయాలను పరిరక్షంచే విషయంలో ఈ కూటమి ప్రభుత్వం విఫలం అవుతున్నదన్నారు. దేవాలయాల్ని గాలికి వదిలేసిన ఈ కూటమి. ప్రభుత్వాన్ని కోట్లాది మంది ప్రజలు గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వం తెలుసుకుని ప్రక్షళన చర్యలు చేపట్టాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) నిర్వహణ

### ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

### ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**వై ఎస్ ఆర్ కడప,జనవరి 04:**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి *Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునుప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారుఅర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన లోలుగు వెంకట్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను వైజాగ్ ఇన్నోటల్ లో టీడీపీ శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత సెక్రటరీ లోలుగు వెంకట్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పుష్పగుచ్ఛం అందజేసారు.

# అభివృద్ధికి మైలురాయిగా భోగాపురం విమానాశ్రయం

- విజయవంతంగా ఎయిర్ పోర్టు ఫస్ట్ ఫ్లైట్ ట్రయిల్ ల్యాండింగ్
- ప్రత్యేక విమానంలో ప్రయాణించిన కేంద్ర విమానయానశాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు ,ఎంపీ కలిశెట్టి
- కార్యక్రమంలో పాల్గొని వీక్షంచిన టీడీపీ శ్రీకాకుళం జిల్లా కూటమి నేతలు



**భోగాపురం ,ప్రజాజ్యోతి న్యూస్ :** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలిచింది. విమానాశ్రమ నిర్మాణంలో కీలకఘట్టంగా నిలిచిన ఫస్ట్ ఫ్లైట్ ట్రయిల్ ల్యాండింగ్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ ప్రత్యేక విమానంలో విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,విజయనగరం జిల్లా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రయాణించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని వీక్షంచేందుకు ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పేడాడ రామ్మోహన్,టిడిపి జిల్లా తెలుగు యువత కార్యదర్శి లోలుగు వెంకట్ తో పాటు పలువురు కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. విమానాశ్రయం పూర్తి కావడంలో ఎటువంటి ఆలస్యం లేకుండా నాణ్యత తో కూడిన పనులు జరగాలనే లక్ష్యంతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. భోగాపురం విమానాశ్రయాన్ని రాష్ట్రానికే గర్వకారణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పముతో ఆయన చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయమని అన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు మృతి..పలువురు సంతాపం..



**చాగలమర్రి జనవరి 4 ( ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎస్టీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అయ్యల విజయ్ కుమార్ (53) ఆదివారం మృతి చెందాడు. విజయ్ కుమార్ మూర్తి పట్ల పలువురు ప్రముఖులతోపాటు, ఉపాధ్యాయ సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గత నెలలో నంద్యాల శాంతిరాం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసి పలువురి ప్రశంసలు అందుకున్న విజయ్ కుమార్ మృతి చెందడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు.

# విపరీతంగా వేదర్ ఉన్న దృశ్య... కమ్యూనిటీ పోలీసులు

### ఫ్రెండ్లీ పోలీస్ లో భాగంగా!..బ్లాంకెట్స్ పంపిణీ!..

### ఏ.ఎస్.పి హేమంత్ కుమార్...



**వి.ఆర్.పురం,జనవరి4(ప్రజాజ్యోతి)**బ్లాంక్ట్స్ ,ప్రస్తుత పరిస్థితుల్లో అవసరాలు గుర్తించి మన ఏ.ఎస్.పి,హేమంత్ కుమార్, ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్ భాగంగా, హేమంత్ కుమార్ ,(ఏ.ఎస్.పి,) వరరామచంద్రాపురం, ఎస్సై సంతోష్ కుమార్,పర్యవేక్షణలో కలిసి శ్రీరామగిరి పంచాయతీలో,గ్రామస్థులకు పంపిణీ చేశారు. శ్రీసీతారాముల సందర్శన అనంతరం గ్రామస్థులఅందరితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. గ్రామ ప్రజలకు 120 బ్లాంకెట్స్ ను పంపిణీ చేశామని వివరించారు. పంపిణీ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి ఇంటర్ కళాశాలలో 47వ వార్షికోత్సవ వేడుకలు.








**చాగలమర్రి జనవరి 04 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి ఇంటర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీ వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్ , అధ్యక్షులు క్రిష్ణం శివప్రసాద్ అధ్యక్షతన కళాశాల 47వ వార్షికోత్సవం నిర్వహించారు. ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ వాసవి డిగ్రీ కళాశాల నుంచి ఇంటర్ కళాశాల వరకు డీఎస్పీ ప్రమోద్ ను గౌరవంగా స్వాగతం పలికారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కళాశాల యాజమాన్యం డీఎస్పీ ప్రమోద్ ను శాలువ కప్పి సత్కరించారు. కళాశాల అధ్యాపకులు కలసికట్టుగా విశ్రాంతి ప్రిన్సిపల్ వేముల పోలిశెట్టికి , శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు. కళాశాల పెద్దలు విద్యార్థులు మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్ గా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రమోద్ , ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు వంటేరు శ్రీనివాసు రెడ్డి , శ్రీ వాసవి ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు , కరెస్పాడెంట్ ఆర్.ఎస్ రమణ గుప్త , సెక్రటరీ టి.విద్యా సాగర్ , డైరెక్టర్ బి.మాధవ్ , వై.శివ రామ్ రెడ్డి , విశ్రాంతి రిటైర్డ్ ఎకనామిక్స్ లేక్చరర్ ఈ.రామకృష్ణ భగవాన్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షాబుద్దీన్, కరెస్పాడెంట్ బడిగెంచల రఘురాం , సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి , ట్రెజరర్ రామశేషయ్య , విద్యార్థిని , విద్యార్థులు , నాన్ టీచింగ్ స్టాఫ్ , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్ట మార్పులపై నేడు గ్రామ సభలు

### గ్రామ సభల ద్వారా చట్ట మార్పులపై స్పష్టత




**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 4 :** గుడిబండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన cవికసిత భారత్ హామీ చట్టం - గ్రామీణ - రెండు వేల ఇరవై ఐదుc పై అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకు అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - రెండు వేల ఐదు లో కేంద్ర ప్రభుత్వం చేసిన కీలక మార్పులపై ప్రజలకు స్పష్టతనివ్వడం లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా పథక సంచాలకుల ఆదేశాల మేరకు సోమవారం (ఐదు-ఒకటి-రెండు వేల ఇరవై ఆరు) నేడు గుడిబండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ గ్రామ సభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దారు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, కూలీలు, రైతులు, గ్రామ ప్రజలు, పత్రికా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామ సభలను విజయవంతం చేయాలని అదనపు కార్యక్రమ అధికారి జగదీష్ పిలుపునిచ్చారు.

## వెంగమాంబ ఆరోపణలో నిజం లేదు..

### ఓబులాపురం దేవ ప్రసన్న....


### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వచ్చినటువంటి ఆరోపణలు నిజం లేదు....

### తీవ్రంగా ఖండించిన క్రిస్టియన్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ఓబులాపురం దేవ ప్రసన్న



**వరికుంటపాడు జనవరి 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** వరికుంటపాడు మండలంలోని తెలు గుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ పార్లమెంటు అధ్యక్షులు రేవరెండ్ డాక్టర్ బిషప్ ఓబులాపురం దేవప్రసన్న మన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఆయన నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మహిళలతో అధికారులతో అందరితో మమేకమై అందరిని ఎంతో గౌరవంగా ముఖ్యంగా మహిళలు విషయంలో ప్రజలు మహిళా నేతలు మహిళా అధికారులు ఎవరు కలిసిన ఆయన ఎంతో గౌరవంగా మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి ఒక్క ఆడబిడ్డను అమ్మ తల్లి అని సంబోధిస్తూ ఎంతో గౌరవంగా వారి సమస్యలను తెలుసుకొని మొదటి ప్రాధాన్యత గానే పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఈ ప్రాంతంలో చదువుకొని విదేశాలకు వెళ్లి స్థిరపడి సొంత ప్రాంత ప్రజలు అనేక కుటుంబాలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అందుకోసం సొంత ప్రాంతంలో ప్రజలకు సేవ చేసి వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచి మంచి జీవితాన్ని ఈ ప్రాంత ప్రజలకు కుటుంబాలకు అందించాలని లక్ష్యంతో ఉన్నత చదువులు చదివి, ఎన్నో ఆర్గనైజేషన్లో వివిధ హెూదాల్లో పని చేసినటువంటి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న మహిళలను కించపరుస్తారు అని వెంగమాంబ చెప్పడం అబద్ధమని ఇది నియోజకవర్గ ప్రజలు ఎవరు నమ్మరని గుర్తు చేశారు. కొంతమంది వెంగమాంబ ను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న ప్రతిష్టను దిగజార్చాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న ఒక ఇంటి ఆడబిడ్డ పై ప్రజలలో సమాజంలో నిలబెట్టకూడదు అనే ఉద్దేశంతోనే అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు మహిళల గౌరవాన్ని కించపరచకూడదు అనే ఉద్దేశంతోనే ఓపికతో ఉన్నారని ఆ విషయం విలేకరుల సమావేశం ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేయడం జరిగిందని తెలిపారు .ఇప్పటికైనా వెంగమాంబ చెప్పుడు మాటలు వినకుండా వాస్తవం గ్రహించి నిన్ను అడ్డం పెట్టుకొని చేయాలనుకుంటున్నా కుట్రను గుర్తించి వాస్తవం గ్రహించి వారి వలన బలి పశువు కావద్దని కోరారు. అంతేకాకుండా సమాజంలో మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు మహిళలకు గౌరవం కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్త నుంచి నాయకులు మహిళా నేతలకు ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరికి అధినాయకత్వం శిక్షణా తరగతులు ఇప్పించి ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి ప్రజలకు ఎటువంటి విలువలు ఇవ్వాలి అని నేర్పించే క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అటువంటి క్రమశిక్షణ గల మా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అమెరికాలో ఎంతో గొప్ప జీవితాన్ని వదులుకొని నియోజకవర్గంలో ప్రజల కష్టపడుతున్న కష్టాలను గుర్తించి ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు గ్రామ గ్రామాన తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఉదయగిరి రూప రేఖలు మార్చాలని దృఢ సంకల్పంతో కృషి చేస్తున్నారని అటువంటి వ్యక్తిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై వస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చల విడిగా తాటి చెట్ల నరికి వేత







**వేలేరుపాడు :04 జనవరి వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** ఏజెన్సీ మండలమైన వేలేరుపాడు లో తాటి చెట్లను అక్రమార్కులు దర్జాగా నరుక్కుని పోతున్నారు, పట్ట పగలే నరుక్కుని లోడ్లకు లోడులే పట్టుకుని పోతున్నారు, అసలు విచిత్రం ఏమిటంటే ఏలూరు జిల్లా వేలేరుపాడు మారుమూల ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతం మీదుగా తిరిగి ఆంధ్రా లోకి వెళ్తున్నాయి అంట ఈ లోడ్లు, చిత్రం ఏమిటంటే ఈ యొక్క ట్రాక్టర్లకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండానే దర్జాగా సరిహద్దు దాటి పోవడం విశేషం, ఇంకొక విశేషం ఏమిటంటే పరిమితికి మించి లోడ్లు ఉండటం, పత్రాల తనిఖీ లేకపోవడం అక్రమార్కులకు మూడు పూవులు ఆరు కాయలు అన్నట్టు తయారయ్యింది వీరి వ్యాపారం, ఇక్కడ తొంబై శాతం గిరిజన రైతాంగమే అవ్వడం అక్రమార్కులకు ఇంకా వ్యాపారం సులువు అయ్యిందని మండల ప్రజలు అనుకుంటున్నారు, మెట్ట ప్రాంత వాసులు ఒక్కో తాటి చెట్టుకు కేవలం యాభై రూపాయల నుండి వంద రూపాయలకే కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం, ఇంకో విషయం ఏమిటంటే చాలా వరకు ప్రభుత్వం గిరిజన రైతుల నుండి సర్వే చేసిన భూముల్లోని తాటి చెట్లు కావడం మరొక విశేషం, వాటి మీద ప్రభుత్వానికి హక్కు ఉంటుంది,కానీ ముంపు గ్రామాలైన కన్నాయిగుట్ట, చాగరపల్లి, పుచ్చిరాలా కాలనీ, పాత పూచిరాల, కట్కూరు మొదలైన గ్రామాల్లో తాటి చెట్లను విచ్చలవిడిగా నరికి సొమ్ము చేసుకుంటున్నారు, గత తొమ్మిది నెలలకు పైగా ఇంత జరుగుతున్నా ఏమి పట్టట్లేదు, సంబంధిత అధికారులు త్వరగా స్పందించి అక్రమార్కుల మీద కఠిన మైన చర్యలు తీసుకోవాలని మరియు నరికిన చెట్లను గుర్తించి ఏ మేరకు ప్రభుత్వానికి నష్టం జరిగిందో నివేదిక ఇస్తే బావుంటుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎస్టీ సంక్షమ పథకాలు వెంటనే అమలు చేయాలని ప్రజాసంఘాలు ధ్వజం.

### దళిత,గిరిజనుల అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసింది.

### మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది.

### సంక్షమ పథకాలు కౌంటర్ కేసుల పైన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ధర్నా.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 4,(ప్రజా జ్యోతి).** పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ప్రజా సంఘం నాయకులు మాట్లాడుతూ,నియోజకవర్గం వ్యాప్తంగా దళిత గిరిజనులు అభివృద్ధిని గాలికి వదిలేసారని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని దళిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని గ్రామాలలో దళితులు ఆర్థికంగా సామాజికంగా మౌలికంగా అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ పథకాలను అమలు చేయకుండా కాలయాపనతో దళితులను అభివృద్ధికి దూరం చేయాలని ఉద్దేశంతోనే దళిత గిరిజన సంక్షమ పథకాలు అన్నింటిని నిర్వేరం చేస్తున్నారని,చేశారని కూటమి ప్రభుత్వము వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలలో ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని దళిత గిరిజనులను కూటమి ప్రభుత్వం మోసం చేశారని ప్రభుత్వాలు ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలతో



మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తు న్నారని కౌంటర్ కేసులు వెంటనే ఎత్తు వెయ్యాలని పోలీసులు దళితులకు న్యాయం చేసే విధంగా వ్యవహరించాలని,కూటమి ప్రభుత్వం దళిత గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోతే మోసం చేస్తే పోరాటాలు చేస్తామని దళిత గిరిజనులను ఇలా ఎంత కాలం మోసం చేస్తారని ఓటుతో బు ద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజా సంఘం నా యకులు తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెలిమప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకు అధ్యక్షులు మరియు జాకి బృందం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ఒంటిమిది గోవిందప్ప ,దుద్దుకుంట తిమ్మరాజు,జాకీ ఎస్సీ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ,గంగాధర మా కోడికి,గంగాధర వన్నూరుస్వామి, గ్రామ దళితులు పాల్గొన్నారు

# ఆదివాసీ జాతిపిత జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు ఘనంగా.

### ముండా గిరిజన సమాజానికి ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం పోరాడే ధైర్యాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు ఎమ్మెల్యే చిర్రి.

### ఐటిడిఏ ద్వారా అమలు అవుతున్న పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

### ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి

### ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మ

### జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్,

### ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ,

### గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ

### మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు.

**జనవరి.. 3. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** కే.ఆర్. పురం ఐటిడిఏ కార్యాలయంలో ఆదివాసీ జాతిపిత జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్యంగా హాజరై జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి ఎమ్మెల్యే చిర్రి




బాలరాజు హృదయపూర్వక స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జైపాల్ సింగ్ ముండా జీవితం, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జైపాల్ సింగ్ ముండా గిరిజన సమాజానికి ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం పోరాడే ధైర్యాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గిరిజనుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించి వారి హక్కుల పరిరక్షణకు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను గుర్తుచేశారు. గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా విద్య, ఉపాధి, ఆరోగ్యం, నివాసం వంటి రంగాల్లో గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వివరించారు. అలాగే పోలవరం నియోజకవర్గంలో గిరిజన గ్రామాల అభివృద్ధికి రహదారులు, త్రాగునీటి సౌకర్యాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఐటిడిఏ ద్వారా అమలు అవుతున్న పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ సోళ్ళ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ, జైపాల్ సింగ్ ముండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పనిచేస్తామని తెలిపారు.


ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు,తీగల గోపాలకృష్ణ,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాముల నాయక్, జిసిసి డైరెక్టర్ కన్నపరాజు, ప్రొఫెసర్ కుంజా నాగేశ్వరరావు, జేఏసీ సలహాదారులు జలగం రాంబాబు, సరియం నాగేశ్వరరావు, గంగరాజు, కాకి మధు, మడకం వెంకటేశ్వరరావు, సోడెం రాజు,కుంజా రమేష్,సున్నం శ్రీరాములు, కురసం రాంబాబు, ఎంఈవో సురేష్,ధనలక్ష్మ , గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చలి తీవ్రత తగ్గుముఖం పట్టినా పొంచి ఉన్న సంక్రాంతి ముప్పు..!!

**కడప :** తెలుగు రాష్ట్రాల్లో గత కొద్దిరోజులుగా ప్రజలను గజగజ వణికించిన చలి తీవ్రత ప్రస్తుతం కొంత మేర తగ్గుముఖం పట్టింది. ఇటీవల అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయి రికార్డు స్థాయి చలి నమోదైనప్పటికీ, గత రెండు రోజుల నుండి వాతావరణంలో మార్పులు రావడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, జనవరి నెల ప్రారంభంలో సాధారణ శీతాకాల పరిస్థితులు ఉన్నప్పటికీ, సంక్రాంతి పండుగ సమయానికి చలి మళ్లీ తన ప్రతాపం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సంక్రాంతి తర్వాత జనవరి చివరి వారం నుండి మాత్రమే శీతాకాలం క్రమంగా వీడుకోలు పలుకుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం దిగువ ట్రోపో ఆవరణలో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం , రాయలసీమ ప్రాంతాల్లో ఈశాన్య , తూర్పు దిశల నుండి గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం నెలకొంటుందని, అక్కడక్కడా ఒకటి రెండు చోట్ల స్వల్పంగా పొగమంచు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే రాగల ఐదు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతల నమోదులో పెద్దగా మార్పులు ఉండబోవని, అంటే చలి తీవ్రత ప్రస్తుతం ఉన్న స్థాయిలోనే కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో కూడా వాతావరణ పరిస్థితులు ఇంచుమించు ఇలాగే ఉన్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా




తూర్పు , ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయి. వీటి ఫలితంగా వచ్చే మూడు రోజుల వరకు తెలంగాణవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. మొత్తానికి రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుతానికి భారీ ఉష్ణోగ్రతల తగ్గుదల లేకపోయినప్పటికీ, పొడి వాతావరణం , పొగమంచు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పండుగ నాటికి చలి మళ్లీ పెరిగే సూచనలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.




## మెగా బ్లాస్ట్.. చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్ గారు' ట్రైలర్ విడుదల

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి, స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'మన శంకరవర ప్రసాద్ గారు'. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్ర బృందం ఈరోజు తిరుపతిలో గ్రాండ్‌గా విడుదల చేసింది. ట్రైలర్ అంతటా అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, చిరంజీవి టైమింగ్ హైలైట్‌గా నిలిచాయి. చిరంజీవి తన వింటేజ్ కామెడీ అండ్ యాక్షన్ మేనరిజమ్స్‌తో అభిమానులను అలరించారు. ఈ సినిమాలో మరో విశేషం ఏమిటంటే, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ట్రైలర్ చివరిలో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశం థియేటర్లలో నవ్వుల పువ్వులు పూయించడం ఖాయమని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన నేపథ్య సంగీతం అదిరిపోయింది.




## 'పుష్ప-2' రికార్డు దిశగా అడుగులు.. 800 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్'!


బాలీవడ్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' సృష్టించిన సునామీ ఇంకా ఆగడం లేదు. బాలీవుడ్ చరిత్రలో మరే ఇతర హిందీ సినిమాకు సాధ్యం కాని రీతిలో ఈ చిత్రం సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. విడుదలైన ఐదో వారంలో కూడా మంచి కలెక్షన్లు సాధిస్తున్న ఈ సినిమా తాజాగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ. 800 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టింది. దీంతో భారతీయ సినీ పరిశ్రమలో ఒక హిందీ సినిమా రూ. 800 కోట్ల మైలురాయిని అందుకున్న చిత్రంగా ధురంధర్ రికార్డులకెక్కింది. అలాగే ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్‌లో 'పుష్ప 2' (హిందీ వెర్షన్) అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడు 'ధురంధర్' సాధిస్తున్న వసూళ్ల వేగాన్ని చూస్తుంటే అతి త్వరలోనే 'పుష్ప 2' లైఫ్ టైమ్ బిజినెస్ రికార్డును ధురంధర్ అధిగమించడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో హిందీ బెల్ట్‌లో అత్యధిక వసూళ్లు రాబట్టిన నంబర్ వన్ చిత్రంగా అవతరించేందుకు 'ధురంధర్' కేవలం కొన్ని అడుగుల దూరంలోనే ఉంది.

## సత్య 'జెట్లీ' గ్లింప్స్ రిలీజ్.. ఈ సారి కామెడీ మామూలుగా ఉండదు!




'మత్తు వదలరా' సినిమాతో టాలీవుడ్‌లో ఒక కొత్త తరహా కామెడీని పరిచయం చేసిన కాంబో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కమెడియన్ సత్య హీరోగా యువ దర్శకుడు రితేష్ రానా రూపొందిస్తున్న సరికొత్త చిత్రం 'జెట్లీ'. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'మేడిపండు చూడ మేలిమై యుండును..' అనే వేమన పద్యంతో ఈ గ్లింప్స్ ప్రారంభం అయ్యింది. ఒక ఫ్లైట్ హైజాక్ నేపథ్యంలో సాగే ఈ కామెడీ సన్నివేశాలు గ్లింప్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా వెన్నెల కిషోర్, సత్య మధ్య వచ్చే సంభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తున్నాయి. "నువ్వు ఏ టైర్ హీరోవి?" అని వెన్నెల కిషోర్ వేసిన ప్రశ్నకు, సత్య తనదైన శైలిలో "నేను జనరల్ కంపార్ట్‌మెంట్ హీరోని" అంటూ సమాధానం ఇవ్వడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. సత్య, రియా సింఘా, వెన్నెల కిషోర్, అజయ్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందని నిర్మాత చెర్రీ తెలిపారు. 'మత్తు వదలరా' సిరీస్ తర్వాత వస్తున్న ఈ సినిమా, ప్రేక్షకులకు మరోసారి నాన్-స్టాప్ వినోదాన్ని పంచుతుందని దర్శకుడు రితేష్ రానా ధీమా వ్యక్తం చేశారు. ఇక వేసవి కానుకగా 'జెట్లీ' థియేటర్లలో సందడి చేయనుంది.

## బాలీవుడ్‌లోకి ఆది సాయికుమార్ 'శంబాల'.. హిందీ ట్రైలర్ రిలీజ్




టాలీవుడ్ యువ నటుడు ఆది సాయికుమార్ బాలీవుడ్ ఎంట్రీకి సర్వం సిద్ధమైంది. ఆయన కథానాయకుడిగా నటించిన భారీ బడ్జెట్ సోషియో-ఫాంటసీ థ్రిల్లర్ 'శంబాల' హిందీ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇప్పటికే ఈ చిత్రం తెలుగులో విడుదలై మంచి హిట్ అందుకోవడమే కాకుండా రూ.20 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే చిత్రాన్ని హిందీలో విడుదల చేయబోతున్నారు మేకర్స్. తెలుగు నటులు వరుసగా పాన్ ఇండియా సినిమాలతో ఉత్తరాది ప్రేక్షకులను పలకరిస్తున్న తరుణంలో ఆది కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1980ల నాటి కథ. శంబాల అనే ఊర్లో ఓ ఉల్క పడుతుంది. ఆ ఉల్క పడిన నాటినుంచి ఆ ఊరిలో అన్నీ అపశకునాలు కనిపిస్తుంటాయి. దాంతో శాస్త్రాలను, దేవుళ్లనీ, దెయ్యాలనీ అమితంగా నమ్మే ఆ ఊరి జనం ఆ ఉల్కని 'బండ భూతం' అని పిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆ ఉల్కని స్టడీ చేసుందుకు సైంటిస్ట్ విక్రమ్(ఆది సాయికుమార్) ఆ ఊళ్లోకి అడుగుపెడతాడు. అతను సైన్స్‌ని మాత్రమే నమ్ముతాడు. ఊరిజనాల నమ్మకాలన్నీ మూఢ నమ్మకాలని అతని ఉద్దేశ్యం. ఆ ఉల్క పడిన నాటి నుంచి ఆ ఊరివాడైన రాములు(రవివర్మ) చిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. ఓ ఆవుకు పాలు పిండబోతే, పాలకు బదలు రక్తం కారుతుంటుంది. ఆ ఆవుని చంపితే కానీ ఈ ఊరికి పట్టిన అరిష్టం పోదని ఊరి జనాలు నిర్ణయించుకొని ఆ ఆవును చంపబోతుంటే విక్రమ్ అడ్డుకొని ఆ ఆవుని తనతోపాటు తీసుకెళ్తాడు. ఇక రాములు రోజురోజుకీ రాక్షసుడిలా మారుతుంటాడు. అడ్డొచ్చినవాళ్లందర్నీ చంపుకుంటూ పోతుంటాడు. ఓ దశలో విక్రమ్ మీదకు కూడా ఎగబడతాడు. తాడికి తెగబడతాడు. అసలు ఆ ఊళ్లో ఏం జరుగుతుంది? ఆ ఉల్క వెనుక ఉన్న కథేంటి? ఆ ఊళ్లో అలాంటి భయానకమైన సంఘటనలు జరగడానికి కారణమెవరు? సైన్స్‌ని మాత్రమే నమ్మే విక్రమ్ దేవుడ్ని మొక్కాడా? లేదా? ఈ ప్రశ్నలన్నిమటికీ సమాధానమే మిగతా కథ.



## పార్టీలకు పర్యాయపదంగా మారిన ఓర్రీ.. సెలబ్రిటీ సర్కిల్స్‌లో ఎందుకంత క్రేజ్?

ఓర్రీ అలియాస్ ఓర్హాన్ అవ్రతమణి పేరు ఇప్పుడు బాలీవుడ్ పార్టీ కల్చర్‌కు సరికొత్త గుర్తింపుగా మారిపోయింది. స్టార్స్, గ్లామర్ భామలు, యంగ్ హీరోలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ఓర్రీ తప్పకుండా ఉంటాడన్న మాట వినిపిస్తోంది. సెలబ్రిటీ పార్టీల్లో అతడి హాజరు అంటే ఫన్, హడావిడి, అన్‌ఎక్స్‌పెక్టెడ్ మూమెంట్స్ ఉంటాయనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా ఉంది. ఓర్రీ కెరీర్ విషయానికి వస్తే.. రిలయన్స్ సంస్థలో జాబ్ చేస్తూనే, నైట్ పార్టీలతో మరో వైపు ఆదాయం సంపాదించడం అతడి ప్రత్యేకతగా చెప్పుకుంటారు. ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీల్లో అతడి ప్రెజెన్స్‌కు భారీ డిమాండ్ ఉంది. ఒక్కో ఈవెంట్‌కు లక్షల రూపాయల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటాడన్న టాక్ చాలాకాలంగా నడుస్తోంది. ఉద్యోగం కంటే కూడా ఈవెంట్ల ద్వారానే ఎక్కువ సంపాదన ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. అసలు ఓర్రీకి ఇంత క్రేజ్ ఎందుకంటే.. అతడు ఉన్న చోట ఎప్పుడూ సరదా వాతావరణం ఉంటుంది. జనాలను ఆటపట్టించడం, సరదాగా టీజ్ చేయడం, కాస్త ఇర్రిటేట్ చేసినట్టే కనిపించినా చివరకు నవ్వులు పూయించడం అతడి స్టైల్. అందుకే పార్టీ క్రౌడ్స్ అతడిని తెగ ఇష్టపడతారనే మాట వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో అతడి ఫ్యాషన్ సెన్స్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఇక తాజాగా ఓ నైట్ పార్టీలో ఓర్రీ చేసిన పనికి అక్కడున్నవాళ్లంతా షాక్ అయినట్టు తెలుస్తోంది. సెల్ఫీల పేరుతో ఆడా, మగా తేడా లేకుండా అందరినీ హగ్ చేసుకుంటూ, కొందరికి స్వీట్ కిస్ ఇవ్వడంతో పార్టీలో చర్చనీయాంశంగా మారాడు. ఈ ఘటనలో తెలుగు నటుడు హర్షవర్ధన్ రాణే, నటి మౌని రాయ్ వంటి సెలబ్రిటీలు కూడా ఉన్నారట. కొందరికి ఇది ఫన్‌గా అనిపించగా, మరికొందరికి మాత్రం అనూహ్యంగా అనిపించిందని సమాచారం. ఇదిలా ఉండగా, ఓర్రీ త్వరలో నటుడిగా మారబోతున్నాడనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఇప్పట్లో అతడు పూర్తిగా ఇన్‌ఫ్లూయెన్సర్ కెరీర్‌పైనే ఫోకస్ పెట్టాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో నటనలోకి వస్తే హీరోగా కాకుండా, తనకు సెట్ అయ్యే క్యారెక్టర్ లేదా కామెడీ రోల్స్‌తో ఎంట్రీ ఇవ్వవచ్చుని టాక్. మొత్తానికి, ఓర్రీ పేరు ఇప్పుడు సినిమాల కంటే పార్టీల్లోనే ఎక్కువగా వినిపిస్తోంది. సెలబ్రిటీ కల్చర్‌లో అతడు సృష్టిస్తున్న హడావిడి చూసి, రాబోయే రోజుల్లో అతడి క్రేజ్ ఇంకెంతవరకు వెళ్తుందో చూడాలని ఇండస్ట్రీ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,